తీన్మార్
తెలుగు దినపత్రిక

# కవ్వించైనా... చైనా!

తూర్పు లద్దాఖ్ కయ్యానికి కాలు దువ్వుతున్న చైనాకు భారత్ ఎప్పటికప్పుడు చెక్ పెడుతోంది. లద్దాఖ్‌లో మళ్లీ అలజడి సృష్టిస్తోంది డ్రాగన్.. చైనా దూకుడుకు అడ్డుకట్ట వేయడానికి అన్ని ఏర్పాటు చేసినట్టు భారత ఆర్మీ. తూర్పు లడఖ్‌లోని వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్‌ఏసి)పై భారత్– చైనాలు తమ పట్టును బిగించాయి. చైనా కార్యకలాపాలను నిశితంగా పరిశీలిస్తున్నారు నిపుణులు. సైనిక కార్యకలాపాలను పెంచడం. మౌలిక సదుపాయాల అభివృద్ధి అనే రెండు వైపుల నుండి నిరంతర పర్యవేక్షణపై నాలుగు వారాల చర్చలు జరిగినప్పటికీ పరిస్థితి మరింత దారుణంగా ఉందని చెప్పారు. హిందూస్థాన్ టైమ్స్ నివేదిక ప్రకారం.. ఇరువైపులా క్లిష్ట పరిస్థితుల కారణంగా సైనిక చర్చలు ప్రస్తుతం విజయవంతం అయ్యే అవకాశం లేదని..ఈ సందర్భంలో పై నుండి జోక్యం చేసుకోవడం మాత్రమే 18 నెలల సరిహద్దు సంక్షోభాన్ని పరిష్కరించగలదని ఒక అధికారి అభిప్రాయపడ్డారు. అదే సమయంలో పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ చర్యకు ప్రతిస్పందనగా సెక్టార్‌లో ఇండియన్ ఆర్మీ కార్యకలాపాలు ఉన్నాయని.. ఎలాంటి విపత్తు కార్యకలాపాలను ఎదుర్కోవటానికి తాము సిద్ధంగా తీసుకున్నట్లుగా మరో అధికారి వెల్లడించారు.డ్రాగన్ పదేపదే తన వక్రబుద్ధి ప్రదర్శిస్తూనే ఉంది. సరిహద్దుల్లో బలగాల ఉపసంహరణకు కట్టుబడి ఉన్నామంటూ నీతులు వల్లిస్తూనే.. ఎల్ఏసీ దగ్గర భారీగా శాశ్వత నిర్మాణాలు చేపడుతోంది. వివాదాస్పద ప్రాంతాలకు అత్యంత త్వరగా బలగాలను చేర్చేందుకు వీలుగా సరిహద్దుల్లో కాంక్రీట్ శిబిరాలను నిర్మిస్తోంది.సంవత్సరం ఒంఅపై ఘర్షణ పాయింట్లపై రెండు రౌండ్ల చర్చల తర్వాత కూడా ఇరు దేశాల సైన్యాలను మోహరించాయి. ఇప్పటికే అధునాతన ఆయుధాలను కలిగి ఉన్న 50 నుండి 60 వేల మంది సైనికులను సరిహద్దు ప్రాంతాల్లో దింపారు. గత వారం విడుదల చేసిన ఒక నివేదిక ప్రకారం యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిఫెన్స్ బీజింగ్ సంక్షోభాన్ని పరిష్కరించడానికి చర్చలలో పాల్గొన్నప్పటికీ "ఎల్ఏసీపై తన వాదనలను బలోపేతం చేయడానికి అదనపు.. వ్యూహాత్మక చర్య" తీసుకుంటోందని పేర్కొంది. ఉత్తర ఆర్మీ మాజీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ డిఎస్ హుడా (రిటైర్డ్) మాట్లాడుతూ ఇరువైపులా పరిస్థితి మరింత దిగజారిందని.. 13వ రౌండ్ సైనిక స్థాయి చర్చల తర్వాత భారతదేశం–చైనాలు చేసిన ప్రకటనలు సారూప్యతను కనుగొనడంలో స్పష్టమైన సూచన అని అన్నారు. ప్రతిష్టంభనను పరిష్కరించడానికి రాజకీయ, దౌత్య స్థాయిలో ప్రయత్నాలు అవసరం. అయితే, ఈ దశలో ఏ దేశమైనా చొరవ తీసుకోవడానికి సుముఖంగా ఉందో లేదో అనిశ్చితంగా ఉంది. అక్టోబర్ 10న జరిగిన 13వ రౌండ్ చర్చల్లో భారత సైన్యం ఇచ్చిన సూచనలతో పీఎల్యే ఏకీభవించలేదు. మిగిలిన ప్రాంతాలను పరిష్కరించేందుకు తాము నిర్మాణాత్మక సూచనలు చేశామని.. అయితే చైనా అంగీకరించలేదని.. దార్శనికతతో కూడిన ప్రతిపాదనతో ముందుకు రాలేదని భారత సైన్యం పేర్కొంది. మరోవైపు భారత్ అవాస్తవ, అసమంజసమైన డిమాండ్లను చేస్తోందని వక్ర బుద్ధి కలిగిన చైనా ఆరోపించింది. అక్టోబర్ 10 చర్చల తరువాత, పీఎల్యే ఎల్ఏసీ అంతటా ట్యాంక్ డ్రిల్ నిర్వహించింది. భారత సైన్యం తన వేగవంతమైన ప్రతిస్పందన సామర్థ్యాన్ని ప్రదర్శించడానికి గత వారం తూర్పు లడఖ్‌లో వైమానిక విన్యాసాన్ని ప్రారంభించింది. "ఇరువైపులా కఠినమైన వైఖరి ఉంది. అయితే చర్చలు ఇంకా కొనసాగుతున్నాయి" అని చైనా నుండి నిపుణుడు, జాతీయ భద్రతా సలహా మండలి సభ్యుడు లెఫ్టినెంట్ జనరల్ ఎస్ఎల్ నరసింహన్ (రిటైర్డ్) అన్నారు. సైనిక చర్చలు ఇంకా కొనసాగుతున్నాయన్నది వాస్తవం అని నరసింహ తెలిపారు. ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ ముకుంద్ నర్వానే అక్టోబర్ 9న లడఖ్ థియేటర్‌లో ఉండాలనుకుంటే భారత సైన్యం కూడా అక్కడే ఉందని చెప్పారు. లడఖ్ సెక్టార్‌లో, హాట్ స్ప్రింగ్స్ , డెప్సాంగ్ వద్ద ప్రతిష్టంభనను పరిష్కరించాల్సి ఉంది. హాట్ స్ప్రింగ్స్ (పెట్రోలింగ్ పాయింట్ –15) వద్ద భారత సైన్యం యొక్క పెట్రోలింగ్ కార్యకలాపాలు . మరో వైపు ర్లమెంట్ శీతాకాల సమావేశాల్లో చైనా సరిహద్దుల్లో నెలకొన్న పరిస్థితులపై చర్చ జరగాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసి. వివాదాస్పద సరిహద్దులన్నింటికీ అఖిలపక్షంగా ఎంపీలను తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. ఇది భారత సార్వభౌమత్వాన్ని మరింత పెంచుతుందని అసదుద్దీన్ ఓవైసీ అన్నారు.ఇండియా, చైనా సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. గతంలో గాల్వన్ లోయలో ఇరు దేశాల మధ్య ఘర్షణను మరిచిపోకముందే ఇటు అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం ప్రాంతాల సరిహద్దుల్లో కవ్వింపు ప్రయత్నాలు చేస్తోంది. ఇటీవల అరుణాచల్ ప్రదేశ్ సరిహద్దుల్లో ఏకంగా ఒక గ్రామాన్నే నిర్మించింది. మరోవైపు సిక్కిం సరిహద్దుల్లో చుంబీలోయలో సరిహద్దు అతిక్రమణకు పాల్పడుతోంది. దీంతో అక్కడ నుంచి భారత్‌పై నిఘా పెడుతుంది. దీంతో ఆప్రాంతానికి సమీపంలో ఉండే సిలిగురి కారిడార్ చికెన్ నెక్ పై చైనా దృష్టి పెడుతుందా.. అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే అసదుద్దీన్ ఓవైసీ శీతాకాలం సమావేశాల్లో సరిహద్దు భద్రత పై చర్చించాలని అన్నారని తెలుస్తోంది

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**– పిసిసి రాష్ట్రకార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి**



ఆలేరు, సెప్టెంబర్ 16(తీన్మార్ న్యూస్): ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో జనగం ఉపేందర్ రెడ్డి తరలిదండ్రులు జనగాం సుశీలమ్మ నరసింహారెడ్డి జ్ఞాపకార్థంతో ఓజోన్ హాస్పిటల్ హైదరాబాద్ వారి డాక్టర్ ల బృందం సౌజన్యంతో తో ఉచిత మెగా వైద్య శిబిరం ఉచిత మెడికల్ క్యాంపు ను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వైద్య శిభారానికి 500 మంది హాజరై బిపి, షుగర్, కంటి పరీక్షలు చేసుకొని ఉచిత మందులు పంపిణీ అన్నారు. కొల్లూరు గ్రామంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కరోరు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ కోటగిరి జయమ్మ, వైస్ ఎంపీపీ గాజుల లావణ్య, వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం శ్రీపాల్ రెడ్డి, మాజి సర్పంచ్ పిల్లలమరి శంకరయ్య, శ్రీధర్, బ్లాక్ మండల అధ్యక్షులు దీప, మాజి వైస్ ఎంపీపీ కోరుకోపుల కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కై పోరాడింది కమ్యూనిస్టులే

**– మండల కార్యదర్శి దూపటి వెంకటేష్**



ఆలేరు, సెప్టెంబర్ 16(తీన్మార్ న్యూస్): వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అమరులైన వీరులకు మండలంలోని పటేల్ గూడెం, శ్రీనివాస్ పురం గ్రామాల్లో జరిగిన సభలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ రైతంగా పోరాటంలో ఆలేరు ప్రాంతం కీలక భూమిక పోషించిందని, ఆలేరు ప్రాంతంలోని పటేల్ గూడెం, కొలనుపాక, గుండ్లగూడెం, శ్రీనివాసపురం గ్రామాలకు చెందినటువంటి పోరాట యోధులను, సాయుధ పోరాటాలు వారోత్సవాల్లో భాగంగా వారిని స్మరించుకుంటూ, ఈ ప్రాంత ప్రజల బానిసత్వం, వెట్టి చాకిరి విముక్తి కోసం, బాంచన్ దొర...నీ కాల్మొక్తా అన్న బడుగు జనం చే బందూ కులు పట్టించి నిజాం నవాబు పీచమనిచిన గడ్డ ఇది అని అన్నారు. వేలాది ఎకరాల భూముల ను పంచి జాగిర్దారుల భూస్వాముల, జమీందారుల దోపిడిని అరికట్టిన చరిత్ర కమ్యూనిస్టులది అని వారు అన్నారు. వారి పోరాట స్ఫూర్తిని యువత పునికి పుచ్చుకొని రూపాంతరం చెందిన దోపిడీకి వ్యతిరేకంగా ఆందోళన, పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని, వారి వారసులుగా ప్రకటించుకునే హక్కు ఎర్రజెండా వారసులదే అని, ఈరోజు చరిత్రను వక్రీకరిస్తూ, రజా కార్లకు తొత్తులుగా వ్యవహరించిన నేతలు ఈరోజు విలీనం, విమోచనమని, గందరగోల పరిస్థితిలకు ప్రజలను నెట్టి వేస్తున్నారని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా పటేల్ గూడెం, శ్రీనివాసపురం గ్రామాలకు చెందిన వీర తెలంగాణ సాయుధ పోరాట వీరు లైన కామ్రేడ్ బొమ్మ కంటి లక్ష్మీ నరసయ్య, గ్యార బాలయ్య, ఎంటికా రాములు, కొండం నర్సిరెడ్డి, గ్యార సిద్దయ్య, వాళ్ళ స్థూపాల కు పూల మాల వేసి, పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సూదగాని సత్య రాజయ్య, జూకంటి పౌల్, నల్లమాస తులసయ్య, గణేష్ మండల సీఐటీయూ కన్వీనర్లు మోరిగాడి రమేష్, సంగి రాజు, చౌడబోయిన యాదగిరి, నిడిగొండ వాలి, భీమగాని నర్సయ్య, పారుపల్లి సత్తయ్య బండ శ్రీనివాస్, గ్యార భాస్కర్, ఎల్లయ్య, మల్లయ్య, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో తుమ్మల చేరికతో సంబరాలు





పాలేరు, సెప్టెంబర్ 16(తీన్మార్ న్యూస్): మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున కర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయిన నేపథ్యంలో కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తుమ్మల అనుచరులు బాణసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. తొలుత కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మట్టే గురవయ్య తుమ్మల అనుచరులు జొన్నలగడ్డ రవి కుమార్, బోల్లంపల్లి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ జుకూరి గోపాల్ రావు లకు కాంగ్రెస్ జెండా కప్పి పార్టీలోకి ఆహ్వానించాడు. అనంతరం కూసుమంచి ప్రధాన కూడళ్లో బాణసంచా కాల్చి కాంగ్రెస్ పార్టీకి, తుమ్మల కు అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మట్టే గురవయ్య, సీనియర్ నాయకుడు ఎండీ హఫిజుద్దిన్, సర్పంచ్ సూర్యనారాయణ రెడ్డి, ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, యడవల్లి ముత్తయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ రెయిన్బో పాఠశాలలో మట్టి గణపతుల వితరణ









పాలేరు, సెప్టెంబర్ 16(తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలోని స్థానిక గ్లోబల్ రెయిన్బో పాఠశాలలో విద్యార్థులు మట్టి గణనాధుల వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూసుమంచి గ్రామ సర్పంచ్ చెన్నమోహన్ హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎండి ఎర్షాద్ అహ్మద్ మాట్లాడుతూ కెమికల్ తో తయారు చేసిన విగ్రహాల వలన పర్యావరణానికి హని కలుగుతుంది, కాబట్టి మీ మీ గ్రామాలలో మట్టి విగ్రహాలను పూజించే విధంగా గ్రామ ప్రజలను ప్రోత్సహించాలని అదేవిధంగా మీ సొంత ఇంటిలో కూడా మట్టి గణపతిని ఆరాధించాలని విద్యార్థులను కోరారు. అలాగే ప్రజలకి అవగాహన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే విధుల్లో ర్యాలీ కార్యక్రమం నిర్వహించి అనంతరం మట్టి గణపతులను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్, పాఠశాల ఇంచార్జ్ దామళ్ళ పాపారావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విజన్ నాయకుడిని అరెస్టు చేసి వికృత చేష్టలా..?

**– చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ పోస్ట్ కార్డు ఉద్యమం**

**– టిడిపి రాష్ట్ర ఉప అధ్యక్షుడు ఎండి గౌస్**




వనపర్తి టౌన్, సెప్టెంబర్ 16(తీన్మార్ న్యూస్): విజన్ ఉన్న నాయకుడు, సైబరాబాద్ లాంటి నగర సృష్టికర్త మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను అక్రమంగా అరెస్టు చేసి ఆంధ్రప్రదేశ్ జగన్ ప్రభుత్వం వికృత చేష్టలకు పాల్పడిందని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండి గౌస్ అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.సూర్యుడు పై ఉమ్మివేయాలని చూస్తే అది తిరిగి వాళ్ళ ముఖం మీదే పడుతుందని, అదేవిధంగా చంద్రబాబును అరెస్టు చేసిన జగన్ ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో అక్రమంగా అరెస్టు చేసిన చంద్రబాబు ఎలాంటి మచ్చలేని వ్యక్తిగా బయటికి వస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి




రాష్ట్ర మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ దస్తగిరి, వనపర్తి పట్టణ మైనారిటీ సెల్ నాయకులు మహమ్మద్ వహీద్, వనపర్తి ఆటో యూనియన్ టిఎన్టి యుసి అధ్యక్షులు కొత్తగొల్ల శంకర్, అనిల్ కుమార్, మహ్మద్ షారుక్, నందమూరి బాలకృష్ణ అభిమాని డి.బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ సభకు తరలి వెళ్లిన నాయకులు



మక్తల్, సెప్టెంబర్ 16(తీన్మార్ న్యూస్): నేడు సీఎం కేసీఆర్ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా మొదటి పంప్ హౌస్ ను ప్రారంబించుచున్నారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా, ముక్తల్ మండలం, దాసరి దొడ్డి గ్రామం నుంచి బిఆర్ఎస్ చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పలు మండల గ్రామాల నుంచి ప్రత్యేక బస్సులలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ హయంలో ఎట్టకేలకు పాలమూరు నీటి గొస తీరిందని, మళ్లీ రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్



**– ప్రభుత్వ విప్ గొంగిడి సునీత**

ఆలేరు, సెప్టెంబర్ 16(తీన్మార్ న్యూస్): ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఆలేరు పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్లో పాల్గొని పలువురు నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, సర్పంచులు ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి, ఎసి రెడ్డి, మహేందర్ రెడ్డి, వంగాల శ్రీశైలం, నియోజకవర్గ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాల నిర్వాహకులు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలి

**– ఎస్సై శ్రీనివాస్ రెడ్డి**



బొమ్మలరామారం, సెప్టెంబర్ 17 (తీన్మార్ న్యూస్): వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా వినాయక మండపాల ఏర్పాటు నిర్వాహకులు అనుమతి కోసం తప్పనిసరిగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని బొమ్మలరామారం ఎస్సై శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాజాపేట పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయక మండపాల నిర్వాహకులు మండపాల వివరాలనుఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దీంతో ఏదైనా సంఘటనలు జరిగినప్పుడు సులువుగా గుర్తించే అవకాశం ఉంటుందని తెలిపారు. మండపం ఎత్తు వినాయకుని ఎత్తు వినాయక నిమగ్నం తేదీ వివరాలు ఆన్లైన్లో పొందపరచాలన్నారు. పోలీసు వారి నియమ నిబంధనలు పాటిస్తూ గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు. మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

# నాసిరకంగా కల్వర్టు నిర్మాణం పనులు!



చేర్యాల, : పంచాయతీరాజ్ అధికారుల పర్యవేక్షణా లోపం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా చేర్యాల మండలం తాడూరు గ్రామశివారులోని కాజ్‌వే కల్వర్టు నాలుగు నెలలు కూడా నిలువకుండాపోయింది. పనులు నాసిరకంగా చేపట్టడంతో ప్యారాఫీట్ రెయిలింగ్ పగుళ్లుపట్టింది. సీసీస్లాబ్‌పై కంకర తేలింది. కల్వర్టు నిర్మాణం అనంతరం పక్క నుంచి వేసిన బైపాసను క్లియర్ చేయకపోవడంతో ఇటీవల కురిసిన వ ర్షానికి వరదనీరు రైతు పొలాల్లో నిల్వడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై చుట్టుపక్కల రైతులు పంచాయతీరాజ్‌శాఖ ఏఈకి ఎన్నిసార్లు తెలిపినా పట్టించుకోలేదు. డీఈ శ్రీనివాసరెడ్డికి ఫిర్యాదు చేయడంతో నీటి మళ్లింపుకు మట్టిని తొలగించాలని సూచించారు. దీంతో మట్టిని తొలగిస్తుండగా, అప్పటికే బాగా పగుళ్లుపట్టిన ప్యారాఫీట్ రెయిలింగ్ వాల్‌కూలిపోయిందని స్థానికులు తెలిపారు. ఈవిషయమై పీఆర్ ఏఈ శివకు ఫోన్‌చేసినా లిఫ్ట్ చేయలేదు. దీంతో డీఈ శ్రీనివాసరెడ్డిని వివరణ కోరగా కోతకు గురైన ప్యారాఫీట్ వాల్‌ను తొలగించి సరిచేయించిన తర్వాత కాంట్రాక్టర్‌కు బిల్లు చెల్లిస్తామని పేర్కొన్నారు.

# బీఎస్పీ నాయకుల ముందస్తు అరెస్ట్ అప్రజాస్వామికం

**- బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఘనపురం కృష్ణ**




పెబ్బేరు, సెప్టెంబర్ 16(తీన్మార్ న్యూస్): బీఎస్పీ నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఘనపురం కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కెసిఆర్ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్ ఓపెనింగ్ చేయడానికి వస్తున్న సందర్భంగా రంగారెడ్డి పాలమూరు ప్రాజెక్ట్ లో పనులు ఇంకా పెండింగ్ లో ఉన్నాయి. అయినా సరే ఎలక్షన్లు దగ్గర ఉన్నాయి కాబట్టి కెసిఆర్ కొత్త నాటకాలకు తెరలేపుతు న్నారని ఆయన అన్నారు. అక్రమ అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ లకు తరలించడం నిజంగా కెసిఆర్ ప్రభుత్వ చేతకానితన్నానికి నిదర్శనమని మీ అక్రమ అరెస్టులకు బహుజన సమాజ్ పార్టీ నాయకులు ఎవ్వరు భయపడరని రేపు జరగపోయే ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ ఘన విజయం సాధించడం తధ్యం అని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కెసిఆర్ ని ఫామ్ హౌస్ కి అంకితం చేసి బహుజన నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను ప్రగతి భవన్ కు పంపించడమే మా లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటే భయంతోనే ముందస్తు అరెస్టులు

**- యూత్ కాంగ్రెస్ నాయకులు గంధం రంజిత్ కుమార్**




పెబ్బేరు, సెప్టెంబర్ 16(తీన్మార్ న్యూస్): సీఎం కెసిఆర్ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్ ఓపెనింగ్ చేయడానికి వస్తున్న సందర్భంగా రంగారెడ్డి పాలమూరు ప్రాజెక్ట్ లో పనులు ఇంకా పెండింగ్ లో ఉన్నాయి. అయినా సరే ఎలక్షన్లు దగ్గర ఉన్నాయి కాబట్టి కెసిఆర్ కొత్త నాటకాలకు తెరలేపుతున్నారని, వారి సభ కోసం విద్యార్థులకు మూడు రోజులపాటు సెలవులు ప్రకటించి విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్నారని, కచ్చితంగా రేపు ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్తామని, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు గంధం రంజిత్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా పెబ్బేర్ పోలీసులు కాంగ్రెస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. పోలీస్ సిబ్బంది చేత కాంగ్రెస్ నాయకులను అక్రమ అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ లకు తరలించడం నిజంగా కెసిఆర్ ప్రభుత్వ చేతకానితన్నానికి నిదర్శనమని మీ అక్రమ అరెస్టులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవ్వరు భయపడరని రేపు జరగపోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం తధ్యం అని ఆయన ప్రభుత్వని హెచ్చరించారు. జిల్లా ఎస్సి సెల్ నాయకులు దూపం సర్వేశ్ మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గ నేత మేఘారెడ్డి జనప్రబంజనం చూసి ఓర్వలేక మంత్రి కాంగ్రెస్ కార్యకర్తలను అక్రమ అరెస్టులతో బయపెట్టిస్తున్నారని కాంగ్రెస్ కార్యకర్తలను బయపెట్టలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు టౌన్ ఉపాధ్యక్షుడు గంధం సునీల్ కుమార్, మండల యువజన కాంగ్రెస్ నాయకులు వినయ్, తదితరులు అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు.

# రోడ్డు ఇలా ప్రయాణం ఎలా....?

**- రోడ్డు అభివృద్ధికి నోచుకోని వనపర్తి నడిబొడ్డు**
**- రోడ్డు బిల్లు కంటే నీటి బిల్లే ఎక్కువ**
**- అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్**






వనపర్తి టౌన్, సెప్టెంబర్ 16(తీన్మార్ న్యూస్): వనపర్తి పట్టణంలో రోడ్డు వెడల్పు చేసిన తర్వాత అన్నిచోట్ల వరద కాలువలు కట్టడం జరిగింది. కానీ పట్టణ నడిబొడ్డు అయిన రాజీవ్ చౌక్ లో మాత్రం ఒకవైపు కాలువ కట్టకుండా, రోడ్డు వేయకుండా ఉంచిన దాన్ని ఎలా చూడాలని అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ పేర్కొన్నారు. రెండు నెలల కింద కలెక్టర్ పరిశీలించడానికి వచ్చినప్పుడు ఆయనకు స్వయంగా చెప్పినా కూడా అక్కడ పని పూర్తి కాలేకపోయింది. అధికారులు గుత్తేదారులు రోడ్డు వెడల్పు అయినా కూడా మట్టి వేసి దానిపై కంకర చూరు వేశారే కానీ, రోడ్డు వేయకుండా ఉంటే దానిపై వెళ్తున్న పాదాచార్యులు వాహనదారులు దుమ్ముధూళితో ఇబ్బందులు పడుతున్నారు. దానికోసం వారు ఉదయం సాయంత్రం నీళ్లు చల్లుతున్నారు. ఆ బిల్లులు రోడ్డు వేయడం కంటే ఎక్కువ అవుతున్నాయని కొందరు చెప్తున్నారు. ఆ రోడ్ వేయకుండా వాటిపై చల్లే నీటి బిల్లు రోడ్డు బిల్లు కంటే అధికంగా చేస్తున్నారనే అనుమానం వస్తుందని చెప్తున్నారు. దీనిపై క్లారిటీ ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే ఆ రోడ్డును వేసి ప్రజల అసౌకర్యాన్ని తొలగించాలని ప్రజలు మరియు ఐక్యవేదిక కోరుతుంది.

# ఎరువుల దుకాణాల తనిఖీ





పాలేరు, సెప్టెంబర్ 16(తీన్మార్ న్యూస్): కూసుమంచి మండలంలోని ఖమ్మం జిల్లా వ్యవసాయ ఇంఛార్జి సరిత పర్యటించారు. పర్యటనలో భాగంగా భగత్ వీడు గ్రామంలో పంట నమోదు కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. వరిలో కాండం తొలిచే పురుగు, ఆకు ముడత పురుగు బ్యాక్టీరియా ఎండాకు తెగులును గమనించడం జరిగిందని వీటి నివారణకు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పాలేరు, కుసుమంచి గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్ చంద్ర తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎరువులు అమ్మకాలు తప్పనిసరిగా పీవోఎస్ మిషన్ ద్వారానే చేయాలని, ఎప్పటికప్పుడు పిఓఎస్ నుండి అమ్మిన స్టాకులు తీసివేయాలని సూచించారు. స్టాక్ బోర్డులో వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, ఏఈఓ ఉపేందర్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సిగ్గుశరం ఉంటే కృష్ణాలో వాటా తేల్చమని మోదీని అడగాలి



హైదరాబాద్(తీన్మార్ న్యూస్): కాషాయ పార్టీ నేతలపై ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ధ్వజమెత్తారు. పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ప్రారంభోత్సవం చేసిన సీఎం కేసీఆర్ అనంతరం సింగోటం క్రాస్ రోడ్డు వద్ద నిర్మించిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'బస్సులో వస్తున్న సమయంలో ఇద్దరు ముగ్గురు పిల్లలు బీజేపీ జెండా పట్టుకొని బస్సుకు అడ్డం వస్తున్నరు. ఏం తప్పు చేశాను నేను, ఏం మోసం చేశాం. నేను ఒక్క మాట అడుతుతున్న బీజేపీ బిడ్డలను. మీకు సిగ్గూ శరం, చీమునెత్తురు, పౌరుషం ఉంటే పెద్ద సిపాయి పార్టీ అని మాట్లాడుతరు. పాలమూరుకు, తెలంగాణకు నీళ్ల గురించి కేంద్రాన్ని అడిగాం కృష్ణా నదిలో వాటాతేల్చమని ప్రధాని మోదీని కోరాం. ఇంత పెద్ద విశ్వగురువు అని చెప్పుకునే ప్రధాని, మా అంత సిపాయిలు అనే బీజేపీ, ఇక్కడ పెద్ద పెద్ద పోజులు కొట్టే నాయకులు మహబూబ్‌నగర్‌లో అన్నారు. వాటా తేల్చేందుకు పదేళ్లు అవుతుందా? కృష్ణా ట్రిబ్యునల్‌కు రెండు రాష్ట్రాలకు నీళ్లు పంచమని లేఖ రాయించాలి.
దానికి మోదీ కుయ్‌మనడు కైమనడు. ఇక్కడ సిగ్గులేని వీల్లు బీజేపీ జెండాలు పట్టుకొని తిరుగుతున్నరు. మీకు బుద్ధి ఉంటే ఢిల్లీకి వెళ్లి కృష్ణా ట్రిబ్యునల్‌కు సిఫారసు చేయించాలి. మా వాటా కోసం సుప్రీంకోర్టుకు వెళ్లాం. కేంద్రం పిలిపించి సుప్రీకోర్టు కేసును వెనక్కి తీసుకోవాలన్నారు.
ఏడాది అయినా అతీగతి లేదు. సిగ్గులేని బీజేపీ నాయకులు మేం జాతీయ ఉపాధ్యక్షులమంటూ అడ్డంపొడువు మాట్లాడుతున్నరు. ప్రజలు వారిని నిలదీయాలి. పాలమూరులో జరిగిన నష్టం చాలు. ఎవరైనా బీజేపీ నాయకులు జెండాలు పట్టుకొని వస్తే నిలదీయాలి. పదేళ్లు అవుతుందా? కృష్ణా ట్రిబ్యునల్‌కు సిఫారసు చేయడం లేదు' అంటూ సీఎం కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం జరపాలి

**- బీజేపీ, బిజెవైఎం ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలో బైక్ ర్యాలీ**
**- ఇబ్రహీంపట్నం లో బీజేపీ జెండా ఎగురవేస్తాం**
**- యువ మోర్చా ఇంచార్జి,బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్ రెడ్డి**





ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 16 (తీన్మార్ న్యూస్): అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించాలని యువ మోర్చా ఇంచార్జి, బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్ రెడ్డి రాష్ట్ర ప్రబుత్వాని డిమాండ్ చేసారు. బీజేపీ, బిజెవైఎం ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా లో సభకు అధ్యక్షత వహించిన బీజేపీ యువ మోర్చా ఇంచార్జి, బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్ రెడ్డి మాట్లాడుతూ అధికారికంగా అన్ని కార్యాలయాల్లో తెలంగాణా విమోచన దినోత్సవాలు నిర్వహించాలన్నారు. నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసిన అమరవీరుల గౌరవం కోసం, తెలంగాణ ప్రజల కోరికను గుర్తిస్తూ విమోచన దినోత్సవాలను నిర్వహించేంత వరకు తమ పోరాటం కొనసాగుతుందన్నారు. బీజేపీ, టీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా ఎదుగుతోందన్నారు. కాంగ్రెస్ పార్టీకి కనీసం ప్రతిపక్ష పార్టీగా కూడా అర్హత లేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణను అప్పుల పాలు చేసి, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ పాలన సాగిస్తోందని ఆయన విమర్శించారు. అవినీతికి మారు పేరుగా టీఆర్ఎస్ ప్రభుత్వం మారిపోయిందన్నారు. బీజేపీయే టీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయ పార్టీగా ప్రజలు గుర్తించారని, అందుకే అనేక మంది బీజేపీలో చేరుతున్నారని ఆయన గుర్తు చేసారు. టీఆర్ఎస్‌లో లుకలుకలు ప్రారంభమయ్యాయని అన్నారు. గ్రౌండ్ లెవల్‌లో ఆ పార్టీ షేక్ అవుతోందిని, ఎన్ని మంత్రివర్గ విస్తరణలు చేపట్టినా ఆ పార్టీని కాపాడలేరని ఆయన విశ్లేషించారు. అధికారికంగా విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చి తీరుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ యొక్క కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొత్త అశోక్ గౌడ్,బిజెపి రాష్ట్ర నాయకులు ముత్యాల భాస్కర్, నాయిని సత్యనారాయణ, నర్సింహారెడ్డి, గోగిరెడ్డి లచ్చి రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు, వివిధ మండలాల అధ్యక్షులు, యువమోర్చా బిజెపి నాయకులు, తధితరులు పాల్గొన్నారు.

# ఐటిఐ లలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్ అందజేత




భువనగిరి టౌన్, సెప్టెంబర్ 16(తీన్మార్ న్యూస్): భువనగిరి పట్టణంలోని సిద్ధార్థ మరియు శివ సాయి ప్రైవేటు ఐటిఐ లలో విద్యను అభ్యసించి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు శనివారం ఐటిఐ జిల్లా కన్వీనర్, ఆలేరు ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ బీర్జా హరికృష్ణ విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలోనే సిద్ధార్థ మరియు శివ సాయి ఐటిఐ విద్యార్థులు ఇటీవల ప్రభుత్వం నిర్వహించినటువంటి జేఎల్ఎం అర్హత పోటీలలో 70 మంది విద్యార్థులు సెలెక్ట్ కావడం చాలా గొప్ప విషయమని యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఏ కళాశాలకు చెందిన విద్యార్థులు ఈ యొక్క ఘనత సాధించలేదని ఈ కళాశాలకు చెందిన 70 మంది విద్యార్థులు ఉద్యోగం పొందడం చాలా గొప్ప విషయమని అన్నారు. ఈ సంవత్సరం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు కూడా ప్రభుత్వం మరియు ప్రైవేటు కంపెనీలు కల్పిస్తున్నటువంటి ఉద్యోగ అవకాశాలలో సీనియర్ల మాదిరిగా ఉద్యోగ అవకాశాలు పొంది తల్లిదండ్రులకు, యాజమాన్యానికి కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యార్థులకు కోరారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ మరియు శివ సాయి ఐటిఐ ల కరస్పాండెంట్స్ కట్టా మోహన్ రెడ్డి, వారాల వైశాఖ రెడ్డి, అధ్యాపకులు నాగరాజు, భాస్కర్, సుందర్, అనిల్, అరుణ, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ సర్కార్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం

**- నల్లవెల్లి బిజెపి సర్పంచ్ దేరంగుల రాజు**
**- గ్రామ అభివృద్ధికి ఆకర్షితులై బిజెపి లో చేరిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు**





యాచారం, సెప్టెంబర్ 16(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బీజేపీ తోనే సాధ్యమని నల్లవెల్లి సర్పంచ్ దేరంగుల రాజు అన్నారు. నల్లవెల్లి గ్రామంలో సర్పంచ్ దేరంగుల రాజు చేస్తున్న గ్రామ అభివృద్ధికి ఆకర్షితులై నల్లవెల్లి గ్రామానికి, నల్లవెల్లి తండాకు చెందిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు శనివారం రోజు పెద్ద ఎత్తున బిజెపి పార్టీలో చేరారు.వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ముఖ్యులు జరుపుల లక్ష్మణ్, రామవత్ చందర్, సభవాట్ భాస్కర్, హున, జిల్లా మారయ్య, జిల్లా రోశయ్య, బందెల అంజెయ్య, నర్సిహ్మా, పెరుమండ్ల రాములు, ఏర్పుల కృష్ణయ్య, రవీందర్ బుగ్గయ్య, అలంపల్లీ వెంకటయ్య, జిట్టే సత్తయ్య, గిరి కృష్ణ ఉన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ దేరంగుల రాజు మాట్లాడుతు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో జరుగుతున్న దేశాభివృద్ధి వైపు ప్రపంచ దేశాలు చూస్తున్నాయని ఆయన తెలిపారు. తెలంగాణలో రానున్న రోజుల్లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటుఖాయమన్నారు. ప్రతీ కార్యకర్తకు పార్టీ తరపున గుర్తింపు ఉంటుందన్నారు. ఈ యొక్క కార్యక్రమం లో ఉపసర్పంచ్ పోలేపల్లి వినోద్, సిరమోని శేఖర్, రాపోతు యాదగిరి, దండుగుల గిరీష్, తధితరులు పాల్గొన్నారు.

# ఆలేరు ను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలి

**- అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా**




రాజాపేట, సెప్టెంబర్ 16(తీన్మార్ న్యూస్): ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల తాహశీల్దార్ కార్యాలయం ముందు ఆలేరు నియోజకవర్గ అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన కమిటీ కన్వీనర్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ఆలేరు ను రెవెన్యూ డివిజన్ గా మార్చాలని కోరారు.
స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆలేరు ను రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై కృషి చేయాలని కోరారు. లేకుంటే ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ, రాజపేట మండల అఖిలపక్ష నాయకులు కంకల మల్లేష్, శంకర్, ఎర్ర మల్లేష్, నీలం అర్జున్, కుండె నాగరాజు, నవీన్ ప్రశాంత్, మన్యం కిష్టయ్య, ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం, కో కన్వీనర్ మెరిగాడు చంద్రశేఖర్, బేజాడి కుమార్, నీలం వెంకటస్వామి, ఎండి.సలీం, కళ్లెపు అడవయ్య, తుంగ కుమార్, పద్మ సుదర్శన్, బాంబే రవి, మెరిగాడి శ్రీశైలం, కామిటికారి అశోక్, సముద్రాల సత్యం, హమాలీ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతే లక్ష్యంగా స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్ కార్యక్రమం




తూప్రాన్,సెప్టెంబర్ 16(తీన్మార్ న్యూస్): స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్ కార్యక్రమాన్ని తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో చేపట్టారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా నిర్వహించే కార్యక్రమాలలో మొదటిరోజు తడి, పొడి చెత్త పై మహిళా సమైక్య సభ్యులకు అవగాహన కల్పించారు. సెప్టెంబర్ 16 నుండి అక్టోబర్ రెండు వరకు జరిగే విడతల వారి శానిటేషన్ కార్యక్రమాలను గ్రామస్తులు విజయవంతం చేయాలని సర్పంచ్ మహాదేవి నవీన్, ఉపసర్పంచ్ ఆంజనేయులు గౌడ్లు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వార్డు సభ్యురాలు మామిండ్ల రేణుక, పంచాయతీ కార్యదర్శి అరుణ, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ సురేష్, ఐకెపి వివోఏ సంతోష, ఫీల్డ్ అసిస్టెంట్ కనకరాజు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాల అనుమతికై దరఖాస్తులు చేసుకోవాలి

**- ఎస్సై సుధాకర్ రెడ్డి**



రాజాపేట, సెప్టెంబర్ 16(తీన్మార్ న్యూస్): మండల ప్రజలకు ముందుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతూ ఈనెల 18న వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మండపాలు ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలు ప్రతిష్టించి ఉత్సవాలు నిర్వహించదలచినవారు తప్పని సరిగా ముందస్తు పోలీసు అనుమతి పొందాలని రాజాపేట ఎస్సై సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించి ప్రశాంత వాతావరణంలో పండగ జరుపుకోవాలని, వినాయక చవితి సందర్భంగా మండపం వద్ద పాటించవలసిన నియమ నిబంధనలు పాటిస్తూ ముందస్తు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వినాయక విగ్రహ ప్రతిష్ఠ పందిళ్ళు మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి సంబంధిత పోలీస్ స్టేషన్ లో అనుమతి తప్పనిసరిగా పొందాలని అన్నారు. వినాయక "విగ్రహ ప్రతిష్ఠ పందిళ్ళు/మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి 5 లేదా అంతకంటే ఎక్కువ మంది కమిటీగా ఏర్పడి వారి వివరాలు సంబంధిత పోలీస్ స్టేషన్ లలో తెలిపి, వారి గుర్తింపు కార్డు నకలు కాపీలు పోలీస్ వారికి చూపించి సంబంధించిన స్థలాలలో వినాయక విగ్రహాన్నిప్రకటనలో చేసుకోవాలని కోరారు. మండలంలోని పలు గ్రామాలలో పెట్టే వినాయక విగ్రహాలకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి వారితో పాటు చుట్టుపక్కల నివసించే వారి అనుమతి కోరాలని అన్నారు. ఫైర్ , విద్యుత్ శాఖల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి వారు సూచించిన నియమ నిబంధనలకు అనుగుణంగా వినాయక చవితి పందిళ్ళు/మండపాలు వద్ద ఇసుక మరియు నీళ్ళను ఏర్పాటు చేసుకుని తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి మండపాలలో దీపారాధనల వలన అగ్నిప్రమాదాలు జరుగకుండా జాగ్రతలు తీసుకోవాలి అన్నారు. విద్యుత్ వైర్లను ప్రకాశవంతమైన లైట్ల వినియోగంలో జాగ్రతలు వహించాలి. ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ జరుగకుండా వైరింగ్ జాగ్రత్తగా చేయించుకోవాలి. విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం చేసే తేదీ, సమయం, నిమజ్జన మార్గం విగ్రహ నిమజ్జనానికి ఉపయోగించే వాహన వివరాలను విధిగా తెలియజేయాలి అని ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే ఉపయోగించాలి. భద్రత కొరకు రాత్రి సమయాల్లో మండపాల వద్ద విధిగా ఆర్గనైజింగ్ కమిటీ వారి ప్రతినిధులు కాపలా ఉండవలెను. ఎవరికి వారు తగు భద్రతా ఏర్పాట్లు చేసుకొనవలెను. రాత్రి సమయాలలో పందిళ్ళు/మండపాలు లో డబ్బులు,బంగారం లాంటి విలువైన వస్తువులు ఉంచరాదు. వినాయక పందిళ్ళు గాని, విగ్రహం పెట్టే ప్రదేశం గాని రోడ్డుపైన ఉండరాదు. బ్యానర్లు కాని,ఫ్లెక్సీలు గాని రోడ్డుపైన రాకపోకలకు అంతరాయంగా పెట్టరాదు అని వినాయక పందిళ్ళ వలన ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బంది కలిగించరాదు అని ఊరేగింపు సమయంలో ఇతర కులాలు, మతాలకు వ్యతిరేకంగా నినాదాలు చేయరాదు. ఆ విగ్రహ నిమజ్జన ఊరేగింపు సమయంలో గులాలు, రంగులు చల్లడం, లౌడ్ స్పీకర్లు ఉపయోగించడం, మందు గుండు సామాగ్రిని పేల్చడం చేయరాదు.

ఊరేగింపు సమయంలో పోలీస్ వారి అనుమతి లేకుండా వేషధారణలు, ఎక్కువ శబ్ధము వచ్చే వాయిద్యాలు డిజే. మొదలుగునవి అనుమతించరాదు.పందిళ్ళ వద్దఊరేగింపు సమయాలలో అనుచిత ప్రదర్శనలు, అసభ్య నాట్య ప్రదర్శనలు జరుగకుండా మద్యం లేదా మత్తు పదార్థాలను సేవించినవారు లేకుండా ఉండే విధంగా ఉత్సవ నిర్వాహకులు బాధ్యత వహించాలి అని కోరారు. నిమర్జన ఊరేగింపుకు అనుమతించిన సమయం, నిమర్జన కు కేటాయించిన ప్రదేశం ఊరేగింపునకు కేటాయించిన మార్గము లాంటి నిబంధనలు ఖచ్చితంగా పాటించవలెను అని నిమజ్జనానికి వెళ్లే వాహనంపై మద్యం లేదా మత్తు పదార్థాలను సేవించిన వారు మైనర్ లు ఉండరాదు అని, వినాయక ఉత్సవ కమిటీ మెంబర్లు నిమజ్జనానికి ఉపయోగించే వాహనం యొక్క పరిస్థితిని గమనించి మంచి కండిషన్లో ఉండే బండిని లైసెన్స్ ఉన్న అనుభవం ఉన్న డ్రైవర్లను ఉపయోగించండి. గణేష్ ఉత్సవ కమిటీ మెంబర్లకు విజ్ఞప్తి చేశారు. గణేష్ నిమజ్జనానికి వెళ్లేటప్పుడు మీ యొక్క విగ్రహం నిమజ్జనానికి చిన్న పిల్లలను తీసుకు వెళ్లకుండా ఊరేగింపు సమయంలో ట్రాఫిక్ ఇబ్బంది కలుగకుండా రద్దీని నివారించేందుకు భద్రత కొరకు తగినంత మంది వాలంటీర్లను ఉత్సవ నిర్వాహకులు ఏర్పాటు చేసుకోవాలి అని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా అర్జీదారుడు మరియు కార్యనిర్వాహకులే బాధ్యత వహించవలసి గా ఉంటుంది అని పండుగ రోజు నుండి నిమర్జనం వరకు జరిగే పూజలు, వేడుకల సందర్భాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా ప్రజలందరూ వినాయక చవితి పండుగను జరుపుకోవాలని కోరారు. ఉద్దేశంతో ముందస్తు చర్యలలో భాగంగా పై నియమ నిబంధనలు సూచించామని వాటిని వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసే నిర్వాహకులు లేదా కమిటీ సభ్యులు తప్పనిసరిగా పాటించాలని ఏదైనా అవాంఛనీయ సంఘటనలో తలెత్తితే పూర్తి బాధ్యత నిర్వాహకులు లేదా కమిటీ సభ్యుల పైన ఉంటుందని, కావున వినాయక విగ్రహం ఏర్పాటు చేసిన నిర్వాహకులే తగిన భద్రతా ఏర్పాట్లు చూసుకోవాలని ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగే అవకాశం ఉంటే ముందుగానే సంబంధిత రాజపేట పోలీస్ వారికి సమాచారం అందజేయాలని కోరారు.

# ఏడేళ్లుగా పూర్తికాని మోడల్ స్కూల్ హాస్టల్ బిల్డింగ్

మహాముత్తారం : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం దొబ్బలపహాడ్ మోడల్ స్కూల్ హాస్టల్ బిల్డింగ్ పనులు మధ్యలోనే ఆగిపోయాయి. ఆఫీసర్ల అలసత్వం.. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా పనులు ముందుకు సాగడం లేదు. మోడల్ స్కూల్ హాస్టల్ బిల్డింగ్ నిర్మాణం కోసం ప్రభుత్వం రాజీవ్ విద్యామిషన్ నుంచి రూ. 1.28 కోట్లు మంజూరు చేసింది. పనులకు 2016 ఏప్రిల్ 9న అప్పటి మంథని ఎమ్మెల్యే పుట్ట మధు శంకుస్థాపన చేశారు. ఏడేళ్లు గడుస్తున్నా ఇప్పటికీ పనులు కాలేదు. దీంతో స్టూడెంట్లు 15 నుంచి 30 కిలోమీటర్లు ప్రయాణించి స్కూల్‌కు వస్తున్నారు. టైంకు ఆర్టీసీ బస్సులు రాక ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించడంతో ఒక్కో స్టూడెంట్ రూ. 1000 నుంచి రూ. 1500 ఖర్చు చేయాల్సి వస్తోంది. దీంతో తమపై భారం పడుతోందని స్టూడెంట్లు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత ఆఫీసర్లు స్పందించి హాస్టల్ బిల్డింగ్ కంప్లీట్ అయ్యేలా చూడాలని కోరుతున్నారు. జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ ఎస్సీ కాలనీలో నిర్మిస్తున్న పీహెచ్‌సీ సబ్‌సెంటర్ నిర్మాణ పనులు నెలలు గడుస్తున్నా మందుకు సాగడం లేదు. కాలనీలో సబ్‌సెంటర్ నిర్మాణానికి ప్రభుత్వం రూ. 20 లక్షలు మంజూరు చేసింది. 7 నెలల కింద ఎమ్మెల్యే రాజయ్య శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో సబ్‌సెంటర్ పనులు బేస్‌మెంట్ స్థాయిలోనే ఆగిపోయాయి. సబ్ సెంటర్ ప్రస్తుతం అద్దె భవనంలో నడుస్తుండడంతో సౌకర్యాలు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆఫీసర్లు స్పందించి సబ్ సెంటర్ నిర్మాణ పనులుత్వరగా పూర్తయ్యేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## భారీ వాహనాల రాకపోకలతో

# సీసీ రోడ్లు ధ్వంసం

తాండూరు : తాండూరు మండలం ఎల్మన్నె గ్రామ సమీపంలోని కాగ్నానదిలో రూ.కోట్లు వెచ్చించి నిర్మిస్తున్న చెక్‌డ్యాం నిర్మాణ పనులకు కాంట్రాక్టర్ అధిక లోడ్ వాహనాలతో గ్రామంలో ఇటీవల వేసి సీసీ రోడ్ల మీదుగా వెళ్తుండడంతో రోడ్లు ధ్వంసం అవుతున్నాయి. అదీగాక రోడ్ల కింద ఉన్న పైప్‌లైన్లు పగులుతూ ఎక్కడి కక్కడ లీకేజీ అవుతున్నారు. తాగునీరు కలుషితమవుతోంది. నానాపురం గల్లీలో నుంచి భారీ వాహనాల ద్వారా ముడిసరుకులు తీసుకెళ్తుండడం తో రోడ్డుపాడైపోయింది. లోడ్ వాహనాలు వెళ్లిన రోడ్లన్నీ వాటర్ పైప్‌లైన్ లీకేజీలవుతున్నాయి. ఈపైప్‌లై న్లన్నీ మళ్లీ వేయాల్సిందే అని గ్రామస్తులు అంటున్నారు.లీకేజీలతో నీరంతా వృథాగా పోవడంతో పాటు గల్లీలన్నీ బురదమయంగా మారుతున్నారు. ఇళ్లల్లోకి నీరు చేరుతూ సామాన్లు తడిచిపోతున్నాయి. గ్రామస్తులు, సర్పంచ్ చెక్ డ్యాం నిర్మిస్తున్న కాంట్రాక్టర్‌ను రప్పించి సమస్యలు చూపించడంతో ఒక రోజు వాహనాలను నిలిపివేశారు. ఇంతగా రోడ్లు పాడవుతున్నా ప్రత్యామ్నాయ మార్గాలను సూచించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. ఎల్మకన్నెలో నది నుంచి ట్యాంక్ వరకు పైప్‌లైన్ లీకై నీరంతా పోతోంది.

# అన్నంపట్ల గ్రామానికి వరించిన రాష్ట్ర అవార్డు

**- గ్రామ సర్పంచ్ బొక్క వసుమతి జైపాల్ రెడ్డి**

**గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం**



బిబినగర్, సెప్టెంబర్ 16(తీన్మార్ న్యూస్): జాతి స్థాయిలో నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ అవార్డు కార్యక్రమం భాగంగా బీబీనగర్ మండల పరిధిలోని అన్నపట్ల గ్రామం రాష్ట్రస్థాయి పంచాయతీగా ఎన్నికై అవార్డు అందుకున్న అన్నంపట్ల గ్రామ సర్పంచ్ బొక్క వసుమతి జైపాల్ రెడ్డిని గ్రామ పాలకవర్గం గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. రాష్ట్రస్థాయి అవార్డు యాదాద్రి భువనగిరి జిల్లా నుండి( SSG)-2023 రాష్ట్రానికి ఎంపికైన ఉత్తమ అన్నంపట్ల గ్రామపంచాయతీ అవార్డును దక్కించుకున్నందుకు ఎంతో గర్వకారణం అని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా బొక్క వసుమతి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి భువనగిరి శాసనసభ్యులు ఫైళ్ల శేఖర్ రెడ్డి నిధుల ద్వారా అన్నం పట్ల గ్రామం అభివృద్ధి జరిగిందని, రాష్ట్ర స్థాయి అవార్డు రావడం ఎంతో గర్వకారమని ఆమె అన్నారు. గ్రామ ప్రజలు సహకరించడం వల్ల న అన్నం పట్ల గ్రామ ప్రజలకు ఎంతో రుణపడి ఉంటానని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

అన్నంపట్ల గ్రామ పాలకవర్గం మరియు ప్రజలకు పెద్దలకు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో అన్నంపట్ల గ్రామ పెద్దలు, పాలకవర్గం, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సౌలభ్యం కోసమే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

తొగుట : రైతుల సౌలభ్యం కోసమే గ్రామాల్లో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నదని తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ కొమురయ్య, ఎంపీపీ లతానరేందర్‌రెడ్డి, కాన్గల్ సొసైటీ చైర్మన్ హరికృష్ణారెడ్డి పేర్కొన్నారు.తొగుట మార్కెట్‌యార్డులో ఐకేపీ, రాంపూర్‌లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించి మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ సుంకరి మల్లేశం తెలిపారు.జాలపల్లిలో సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు చొప్పరి వరలక్ష్మీసాగర్ ఆధ్వర్యంలోపార్టీ మండలాధ్యక్షుడు మంద యాదగిరి, దూళిమిట్టలో సర్పంచ్ దుబ్బుడు దీపికావేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సొసైటీ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని చిన్న గుండవెల్లి, ఇర్కోడ్, తోర్నాల, చింతమడక, సీతారాంపల్లి, మాచాపూర్, గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ శ్రీదేవిచందర్‌రావు ప్రారంభించారు

# అన్నదాత అభ్యున్నతికి కృషి

**- ముధోల్ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి**


**- మక్క కొనుగోలు కేంద్రాల ప్రారంభం**



భైంసా : అన్నదాతల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ముథోల్ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి పేర్కొన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. మండలంలోని మాటేగాంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ చైర్మన్ రాజేశ్ బాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. దేశానికి అన్నం పెట్టే రైతుల శ్రేయస్సును ఆలోచించే ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్సేనని స్పష్టం చేశారు. రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. మండలంలోని మహాగాంలో ఏర్పాటు చేసిన బుద్ధ విగ్రహావిష్కరణకు రావాలని భీంయూత్ సభ్యులు కోరారు. ఈ నెల 5న విగ్రహావిష్కరణ ఉంటుందని తెలిపారు. అనంతరం ఏఎంసీ చైర్మన్ రాజేశ్ బాబు, వైస్ చైర్మన్ జేకే పటేల్, డైరెక్టర్లను ఎమ్మెల్యే సన్మానించారు. అనంతరం వారు ఎమ్మెల్యేను సత్కరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దేవేందర్ రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి, వైస్ ఎంపీపీ గంగాధర్, లింగా సర్పంచ్ దుప్పె గణేశ్, పీఏసీఎస్ డైరెక్టర్ చాకేటి లస్మన్న, వైస్ చైర్మన్ సాయినాథ్, బీఆర్ఎస్ నాయకులు వెంకట్ రెడ్డి, భూమేశ్, మధుకర్ రెడ్డి, సోలంకి భీంరావు, ముత్యం రెడ్డి, రాంకుమార్, రౌతు రెడ్డి ఉన్నారు. సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి అని ముథోల్ ఎమ్మెల్యే గడ్డిగారి విఠల్‌రెడ్డి అన్నారు. కుభీర్ మార్కెట్ కమిటీ ఆవరణలో మార్క్‌ఫెడ్ సహకారంతో స్థానిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని మార్క్‌ఫెడ్ డైరెక్టర్ రేకుల గంగాచరణ్‌తో కలిసి ప్రారంభించారు.

మక్కలు పండించిన రైతులకు మద్దతు ధర దక్కడం లేదని, దళారులు తక్కువ ధరకు కొంటున్నారని మంత్రి అల్లోల సహకారంతో సీఎం కేసీఆర్ దృష్టికి తీసు కెళ్లినట్లు తెలిపారు. వెంటనే మక్కల కొనుగోళ్లను చేపట్టాలని సీఎం కేసీఆర్ వ్యవసాయ మంత్రికి ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. మండలంలోని ఆయా గ్రామాల నుంచి వచ్చిన రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు, ప్రజలతో కలిసి ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. హనుమాన్‌దీక్షా స్వాములు, రైతులు, నాయకులు, బీఆర్ఎస్ శ్రేణులతో వేర్వేరుగా పాలాభిషేకాలు చేశారు. మక్కలను కొనుగోలు కేంద్రానికి తీసుకు వచ్చిన పలువురు రైతులను ఎమ్మెల్యే సత్కరిం చారు.

# భారీగా తగ్గిన ఈవీ టూ వీలర్స్ అమ్మకాలు



ఏప్రిల్‌లో విద్యుత్ టూ వీలర్స్ అమ్మకాలు గణనీయంగా తగ్గాయి. వాహన్ వెబ్‌సైట్‌లోని సమాచారం ప్రకారం మార్చిలో 82,292 యూనిట్లు అమ్ముడయ్యాయ. ఏప్రిల్‌లో అమ్మకాలు 62,581 యూనిట్లకు పడిపోయాయి. ఫేమ్ సబ్సిడీ విషయంలో కేంద్రం ప్రభుత్వం హీరో ఎలక్ట్రిక్, ఒకినావా కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంది. ఈ రెండు కంపెనీలు నిబంధనలు ఉల్లంఘించడంతో సబ్సిడీకి అనర్హతగా ప్రకటించింది. విద్యుత్ టూ వీలర్ తయారీ కంపెనీలు ఒకినావా,హీరో ఎలక్టిక్, ఏథర్ ఎనర్జీ, టీవీఎస్ విక్రయాలు ఏప్రిల్‌లో నాలుగు నెలల కనిష్టానికి పడిపోయాయి. ఓలా ఎలక్ట్రిక్ మాత్రమే అమ్మకాల్లో వృద్ధిని నమోదు చేసింది. ఏప్రిల్‌లో ఓలా 21,560 యూనిట్లను విక్రయించింది. ఇది మార్చిలో విక్రయాల కంటే ఎక్కువ. మొత్తం క్యాలెండర్ ఇయర్‌లో ఓలానే అత్యధిక అమ్మకాలు జరిపింది. హీరో ఎలక్ట్రిక్, ఒకినావా రెండు కంపెనీలు ఫేమ్ సబ్సిడీ నిబంధనలు ఉల్లంఘించినట్లు కేంద్ర పరిశ్రమల శాఖ నోటీస్‌లు జారీ చేసింది. సబ్సిడీ పొందాలంటే 50 శాతం పరికరాల ను స్థానికంగా సమకూర్చుకోవాల్సి ఉంటుంది. ఈ నిబంధనను ఈ రెండు కంపెనీలు ఉల్లంఘించాయని పరిశ్రమల శాఖ వీటిపై చర్యలు తీసుకుంది. సబ్సిడీకి అర్హతను ఈ కంపెనీలు కోల్పోయాయి. దీంతో మార్చితో పోల్చుకుంటే ఏప్రిల్‌లో ఈ కంపెనీల అమ్మకాలు 43 శాతానికి పైగా పడిపోయాయి. మొత్తం విద్యుత్ వాహనాల విక్రయాల్లో ఈ రెండు సంస్థల వాటా 31 శాతం నుంచి ఏప్రిల్‌లో 10 శాతానికి పడిపోయింది. ఓలా ఎలక్ట్రిక్ మార్చిలో 21,389 యూనిట్లు విక్రయిస్తే, ఏప్రిల్‌లో 21,560 యూనిట్లు విక్రయించింది. టీవీఎస్ మార్చిలో 16,849 యూనిట్లు, ఏప్రిల్‌లో 8,718 యూనిట్లు, ఏథర్ ఎనర్జీ మార్చిలో 12,167 యూనిట్లు, ఏప్రిల్‌లో 7,675యూనిట్లు విక్రయించాయి. యాంపియర్ కంపెనీ మార్చి లో 9,344 యూనిట్లు, 8,257 యూనిట్లు, హీరో ఎలక్ట్రిక్ మార్చిలో 6,660 యూనిట్లు,3,278 యూనిట్లు, బజాజ్ చేతక్ మార్చిలో 4,542 యూనిట్లు, 3,974 యూనిట్లు, ఒకినావా మార్చిలో 4,510 యూనిట్లు, ఏప్రిల్‌లో 3,117 యూనిట్లు విక్రయించాయి.

# దళారులను నమ్మి మోసపోవద్దు!



ఖానాపూర్ : రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్ అన్నారు. మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో పీఏసీఎస్‌లో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్నిప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమానికి ఎంతగానో కృషిచేస్తున్నారని అన్నారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని అదనపు కలెక్టర్ రాంబాబుతో కలిసి పరిశీలించారు.

రైతులు అధైర్య పడవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ఎమ్మెల్యే రేఖానాయక్, అదనపు కలెక్టర్ రాంబాబు ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంతో పాటు క్రీడలకు పెద్దపీట వేస్తున్నదన్నారు. క్రీడా శిబిరంలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.

మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప సత్యనారాయణ రెడ్డి, జడ్పీటీసీ ఆకుల వెంకాగౌడ్, తహసీల్దార్ రాజమోహన్, మున్సిపల్ కమిషనర్ రత్నాకర్‌రావు, క్యాంప్ ఇన్‌చార్జి పీడీ క్రాంతి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పుప్పాల శంకర్, పెటా సంఘం అధ్యక్షుడు రమేశ్, పీడీ రవీందర్‌గౌడ్, పీఈటీలు ఇమ్రాన్, రామకృష్ణ, సుమలత, నాయకులు గొర్రె గంగాధర్, రాజగంగన్న, కావలి సంతోష్, పుప్పాల స్వప్నాగజేందర్, తూం చరణ్, రామిడి మహేశ్ పాల్గొన్నారు. పెంబి, మందపల్లిలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరాలను ఎమ్మెల్యే ప్రారంభించారు.

# సంఘాల పేరు.. వ్యాపారం జోరు!



ఆదిలాబాద్ : పట్టణం నడిబొడ్డున ఉన్న ఈ కల్యాణ మండపం ఓ ఉద్యోగ సంఘానికి చెందినది. శుభకార్యాలకు అద్దెకు ఇచ్చి ఏటా రూ.లక్షల్లో ఆర్జిస్తున్నా.. వ్యాపార రుసుము చెల్లించడం లేదని బల్దియా సిబ్బంది స్పష్టం చేశారు. ఓ కుల సంఘానికి సంబంధించిన స్థలంలో ఈ కల్యాణ మండపాన్ని నిర్మించారు. దీనికి సంబంధించి ఏటా ఆస్తి పన్ను రూ. 17,608 చెల్లిస్తున్నారు. కానీ ఈ మండపానికి వ్యాపార రుసుము చెల్లించడం లేదు. జిల్లా కేంద్రంలో తోపుడు బండిపై వ్యాపారం చేసే నిరుపేదలు సైతం ప్రతిరోజూ బల్దియాకు తైబజారు పేరిట రూ. 10 చెల్లిస్తున్నారు. కానీ కొన్ని కల్యాణమండపాల వారు మాత్రం నయా పైసా చెల్లించకుండా యథేచ్ఛగా వ్యాపారం చేస్తున్నారు. ఆయా సంఘాలకు చెందిన కల్యాణ మండపాలను అద్దెకు ఇచ్చి ఏటా రూ.లక్షల్లో ఆర్జిస్తున్నారు. సామాన్యులు ట్రేడ్ అనుమతులు తీసుకోకుంటే ఒత్తిడి చేసే బల్దియా అధికారులు వారి జోలికి వెళ్లడంలేదు. ఉద్యోగ, కుల సంఘాల వారు సమావేశాలు నిర్వహించుకునేందుకు, వారి సాధకబాధకాలు చర్చించుకునేందుకు అవసరమైన సంఘ భవనాల కోసం ప్రభుత్వం స్థలాలు కేటాయిస్తుందన్న విషయం తెలిసిందే. ఆదిలాబాద్ పట్టణంలో ఆయా సంఘాలకు చెందిన స్థలాలు ప్రస్తుతం రూ.వందల కోట్ల విలువ చేస్తాయి. అయితే వాటి యాజమాన్యాలు సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసుకునేందుకు ఆ స్థలాలను వ్యాపారపరంగా వినియోగిస్తున్నాయి. అనుమతి లేకున్నా కల్యాణ మండపాలను నిర్మించి శుభకార్యాల నిమిత్తం అద్దెకు ఇస్తున్నారు. కొన్ని సంఘాల వారు ఇతరులతో ఏటా కొంత మొత్తానికి ఒప్పందం చేసుకుని లీజుకు ఇచ్చేశారు. ఫంక్షన్ హాలును బట్టి రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు ప్రజల నుంచి వసూలు చేస్తున్నారు. ఇలా ఏటా దాదాపు రూ.20 లక్షలకు పైనే ఆర్జిస్తుండటం గమనార్హం. బల్దియా పరిధిలో ఆస్తులున్న వారు తప్పకుండా ఏటా ఆస్తి పన్ను చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఉద్యోగ సంఘాలకు సంబంధించిన భవనాలకు మాత్రం ఆస్తి పన్ను నుంచి మినహాయింపును ఇస్తూ గతంలో ప్రభుత్వం జీఓ జారీ చేసింది. ఇదే సాకుతో వారు కల్యాణ మండపాలను ఏర్పాటు చేసుకుని వ్యాపారాలు చేస్తున్నా.. రుసుములు సైతం చెల్లించడం లేదని బల్దియా వర్గాలు పేర్కొంటున్నాయి. దీంతో ఏటా బల్దియా ఆదాయానికి గండి పడుతోంది. కుల సంఘాలకు చెందిన ఫంక్షన్ హాళ్లకు ఈ రెండింటికీ మినహాయింపు లేదు.

# కాలిబాటల ఆక్రమణ



కరీంనగర్ :రాజీవ్‌చౌక్ నుంచి గాంధీరోడ్డులో రెండు వైపులా స్మార్ట్‌సిటీలో భాగంగా పాదచారులు రాకపోకలు సాగించేందుకు వీలుగా ఏర్పాటు చేసిన నడకదారులు ఆక్రమణకు గురవుతున్నాయి. నగరపాలక కార్యాలయం సమీపంలో దుకాణాల సముదాయం ఎదురుగా ఫుట్‌పాత్ ఆక్రమణ అధికారులకు కనిపించడం లేదు. నిత్యం వేల సంఖ్యలో రాకపోకలు సాగిస్తుండగా ఈసేవా కేంద్రానికి వెళ్లకుండా దారి మొత్తం అడ్డాగా మార్చుకొని ఆక్రమించారు. ఈ ప్రాంతంలో ప్రతి రోజు ఫిర్యాదులు వస్తున్నా పట్టించుకోవడం లేదు. పాదచారుల భద్రతకు పెద్దపీట వేస్తూ రూ.కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న కాలిబాటల నిర్వహణ గాలికి వదిలేశారు. వాటిపై పర్యవేక్షణ లేక దుకాణాదారులు ఆక్రమించుకుంటున్నారు. అలా నిర్మిస్తున్నారో లేదో ఆక్రమణలతో సామగ్రి ఉంచి మూసి వేస్తున్నారు. కరీంనగర్ నగర పాలక సంస్థ, స్మార్ట్‌సిటీ, రహదారులు, భవనాల శాఖ పరిధిలోని ప్రధాన, అంతర్గత వీధుల్లో రూ.కోట్లు వెచ్చించి నడకదారులు నిర్మిస్తున్నారు. పాదచారులు సులువుగా రాకపోకలు సాగించేలా, రోడ్డు ప్రమాదాల నుంచి తప్పించేందుకు ఫుట్‌పాత్‌లకు ప్రాధాన్యం ఇచ్చారు. మూడేళ్లుగా వీటి నిర్మాణంపై నగర పాలక సంస్థ ప్రత్యేకంగా దృష్టి సారించింది. స్మార్ట్ రహదారి ఎక్కడ తీర్చిదిద్దినా కాలినడక తప్పనిసరి చేశారు. ఆ ప్రాంతం సుందరంగా కనిపిస్తుండటంతోపాటు నగర స్థాయి హోదాలా ఆకర్షిస్తోంది. రద్దీ సమయంలో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలతోపాటు నగరవాసులు రోడ్డుపై కాకుండా ఫుట్‌పాత్‌పై నడిచేందుకు ప్రయత్నిస్తే చీదరింపులే వినిపిస్తున్నాయి. దారి లేనట్లు ఇక్కడి నుంచి నడవడం ఏమిటని దుకాణాల యజమానులు బెదిరింపులకు దిగుతున్నట్లు ఇటీవల నడకదారిపై రాకపోకలు సాగించే ప్రజలు చెబుతున్నారు. దుకాణాల్లో ఎంత సామగ్రి ఉంటుందో అంతమేర బయట ఉంటుందని ఆగ్రహిస్తున్నారు. రాజీవ్‌చౌక్ నుంచి గాంధీరోడ్డు, నగర పాలక దుకాణాల సముదాయం ఎదురుగా, మార్కెట్ రోడ్డు, కలెక్టరేట్ రోడ్డు, ప్రభుత్వాసుపత్రి వెనక, సవారన్‌స్ట్రీట్, గోదాంగడ్డ, కశ్మీర్‌గడ్డ, సీపీ కార్యాలయం నుంచి బస్టాండ్ వైపు, జ్యోతినగర్, విద్యానగర్ రోడ్డుతోపాటు 14.5 కిలోమీటర్ల పొడవునా ఉన్న ప్రధాన రహదారులకు ఇరువైపులా ఫుట్‌పాత్‌లు మాయమవుతున్నాయి. నడకదారులు ఆక్రమించకుండా ఉన్నతస్థాయిలో వీటి రక్షణకు ఆరు నెలల కిందట ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.ఫుట్‌పాత్‌లు, రోడ్ల మీద ఉన్న ఆక్రమణలపై అవగాహన కల్పించినా ఎప్పటిలాగే తయారైం ది. అధికారులపై రాజకీయ ఒత్తిళ్లు పెరిగిపోవడం, క్షేత్రస్థాయిలో తిరుగుతున్న సిబ్బందిపై బ్లాక్‌మెయిల్ చేస్తుండటంతో చేసేది లేక వెనుదిరుగుతున్నారు. అదనపు కలెక్టర్ స్థాయిలో వీటి పర్యవేక్షణ చేయాలని గతంలో నిర్ణయించినా మున్నాళ్ల ముచ్చటగా మారుతోంది. రూ.కోట్ల ప్రజాధనం ఖర్చు చేసి నిర్మిస్తున్న వీటిని.. పాదచారులు వినియోగించుకోకుండా నిర్మించడం ఎందుకనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# విద్యుత్తు కోతలు.. తీరని వెతలు



కాగజ్‌నగర్ :సిర్పూరు– కాగజ్‌నగర్ నియోజకవర్గ పరిధిలో వరి సాగు ఎక్కువగా ఉంటుంది. సరిపడా నీటి వనరులు ఉన్నా.. అప్రకటిత కోతలతో అవస్థలు పడుతున్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు. మొదట్లోనే పరిస్థితి ఇలా ఉంటే పంట చేతికివచ్చే దశలో చి'వరి'కి నీరందుతుందో లేదోనని కొందరు పొలా లను బీడుగా వదిలేస్తున్నారు. మరికొందరు దుక్కి దున్ని నాట్లు వేయకుండా వదిలేశారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. డిమాండ్‌కు అనుగుణంగా పై నుంచి సరఫరా లేక తరచూ అంతరాయం ఏర్పడుతోంది. దీనికితోడు సాంకేతిక సమస్యలు అన్నదాతల పాలిట శాపంగా మారాయి. మరోవైపు ఫిబ్రవరిలోనే ఎండలు మండుతుండటంతో విద్యుత్తు వినియోగం గరిష్ఠానికి చేరుతోంది. వీటి ప్రభావం పంటలపై పడుతోంది. త్రీఫేజ్ తిప్పలు..: జిల్లాలో దహెగాం, కౌటాల, సిర్పూర్(టి), కాగజ్‌నగర్, ఆసిఫాబాద్, తిర్యాణి తదితర మండలాల పరిధిలో వరి ఎక్కువగా సాగవుతోంది. యాసంగిలో 52 వేల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నట్లు వ్యవసాయ అధికారుల అంచనా. ఏడు వేలకుపైగా వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లున్నాయి. వ్యవసాయానికి సంబంధించిన త్రీఫేజ్ విద్యుత్తు ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారు. కొందరు గంటల తరబడి మోటార్ల వద్దే నిరీక్షిస్తున్నారు. 10 ఎకరాల్లో వరితో పాటు కూరగాయలు సాగు చేస్తున్నా. కరెంట్ కోతలతో ఇబ్బంది అవుతోంది. వ్యవసాయానికి నాలుగైదు గంటలు మాత్రమే త్రీఫేజ్ విద్యుత్తు సరఫరా చేస్తున్నారు. రాత్రి వేళ కళ్లలో వొత్తులు వేసుకొని ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. చివరి మడులకు నీరు అందక పంటలు ఎండుతున్నాయి. విద్యుత్తు అధికారులు మాత్రం రెండు విడతలుగా 16 నుంచి 18 గంటల వరకు నాణ్యమైన త్రీఫేజ్ విద్యు త్తును అందిస్తున్నట్లు చెబుతుండగా, కేవలం అయిదు గంటలు మాత్రమే సరఫరా చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. జిల్లాలో వరి, మిర్చి, వేరుశనగ, మొక్కజొన్న, మినుములు, కూరగాయలు సాగు చేస్తున్నారు. వరి సాగుకు నీటి వినియోగం ఎక్కువగా ఉంటుంది. ఒక్కసారి ఎండితే మళ్లీ పుంజుకోవడం కష్టం. నిరంతరాయంగా మోటారు నడిస్తేనే అన్ని మడులకు నీరందుతుంది.కరెంటు సైతం ఎప్పుడో వస్తుందో తెలియక నిత్యం ఆరా తీయాల్సి వస్తోందని రైతులు అంటున్నారు.

# అధ్వానంగా తూనికలు, కొలతల శాఖ తీరు




భువనగిరి:మార్కెట్‌లో తూకాల్లో మోసాలు జరుగుతున్నా అరికట్టే వారే కరవయ్యారు. కొందరు వ్యాపారులు ఆడిందే ఆటగా మారింది. జిల్లా ఆవిర్భావం నుంచి ఇన్‌ఛార్జి అధికారే దిక్కు కావడంతో ఈ శాఖ తనిఖీలు నామమాత్రంగానే నిర్వహిస్తున్నారు. కూరగాయాలు, ఇతర నిత్యావసర సరకుల తూకంలో హెచ్చు తగ్గుల నియంత్రణ, తూకం యంత్రాల లైసెన్స్‌ల రెన్యూవల్‌పై పర్యవేక్షణ కొరవడింది. జిల్లాకు ఒక జిల్లా తూనికల కొలత అధికారి, ఇద్దరు అసిస్టెంట్‌లు ఒక ఆటెండర్ ఉండాలి. ప్రస్తుతం తూనికల కొలతల అధికారి సంజయ్‌కృష్ణ హైదరాబాద్‌లో ఓ జోన్ బాధ్యతలు నిర్వహిస్తూ జిల్లాలో అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇద్దరు అసిస్టెంట్ల పోస్టులు ఖాళీలు ఉన్నాయి. ఒక ఆటెండర్ కార్యాలయ విధులు నిర్వహిస్తున్నారు. అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారి ఒక్కరే జిల్లాలో 17 మండలాల్లో తనిఖీలు చేయాల్సి ఉంటుంది. గతంలో తనిఖీలు చేసిన కేసుకు సంబంధించి న్యాయస్థానాలకు హాజరు, సమావేశాలతో తనిఖీలు అంతంతమాత్రంగానే జరుగుతున్నాయి. జిల్లాలో పోలీసుల దాడులతో ఇటీవల పాల కల్తీ వ్యాపారం వెలుగులోకి వచ్చింది. రసాయ నాలతో కల్తీ పాలు తయారు చేస్తున్నారు. టీ పొడులు, కాఫీ, కారం పొడి, పసుపు, ఇతర వంట సామగ్రి కల్తీ ప్యాకెట్ల విక్రయాలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. వివిధ రకాల ఎలక్ట్రికల్ వస్తువులు, హార్డ్‌వేర్, శానిటరీకి సంబంధించిన, నిర్మాణ సామగ్రిపై కంపెనీల వివరాలు లేకుండానే అమ్ముతున్నారు. దుకాణాల్లో ఆయా వస్తువులు తనిఖీలు చేసి సంబంధిత బ్రాండ్ ప్యాకింగ్ సరైనదో గుర్తించాలి. డీలర్ల నుంచి విక్రయ రికార్డుల పరిశీలన, స్టాంపింగ్ విషయాలు గుర్తించి నకిలీ లను అరికట్టాలి. మరోవైపు పెట్రోల్ బంకుల్లోనూ మూడు నెలలకొకసారి పరిశీలించాల్సి ఉన్నా ఎక్కడా తనిఖీలు చేసిన దాఖలులు లేవు. హైదరాబాద్‌తోపాటు జిల్లాలో బాధ్యతలు నిర్వహిస్తూ అన్ని మండలాలలో తనిఖీలు చేస్తున్నాం. నిబంధనలకు విరుద్ధంగా తూకం హెచ్చు తగ్గులు ఉన్నవాటిని గుర్తించి కేసులు నమోదు చేస్తున్నాం. ఎక్కడైనా నకిలీలు, తూకంలో మోసానికి సంబంధించి ఫిర్యాదులు చేసినట్లుయితే తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకుంటాం.

# కుంగిన తరోడ వంతెన

## - నిలిచిన అంతర్రాష్ట్ర రాకపోకలు




ఆదిలాబాద్ : జైనథ్ మండలం తరోడ(బి) గ్రామం వద్ద 35 ఏళ్ల కిందట నిర్మించిన వంతెన పగుళ్లు తేలి కుంగిపోయి ప్రమాదకరంగా మారింది. ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. 2018 ఆగస్టు 16న కురిసిన భారీ వర్షానికి సాత్నాల ప్రాజెక్టు గేటు ఎత్తడంతో వంతెనపై వాగు ఉద్ధృతితో అప్రోచ్ రోడ్డు కోతకు గురైంది. వంతెనపై పగుళ్లు ఏర్పడి రాకపోకలు స్తంభించాయి. ఆర్‌అండ్‌బీ శాఖ పరిధిలో ఉన్న ఈ వంతెనకు అప్పటి అధికారులు తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టి రాకపోకలు పునరుద్ధరించారు. వంతెనపై భారీ వాహనాల రాక పోకలు నిషేధించారు. తర్వాత ఎన్‌హెచ్ 353బీ జాతీయ రహదారిగా మారడంతో మహారాష్ట్రలోని చంద్రపూర్ నుంచి ఆదిలాబాద్‌కు వందల సంఖ్యలో భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. తాజాగా వంతెన కుంగిపోయి, పగుళ్లు ఉండటాన్ని గ్రామస్థులు గుర్తించారు. రాకపోకలు స్తంభించాయి. వాహనాలు వెళ్లకుండా పోలీసులు నిరాల మీదుగా దారి మళ్లింపు చర్యలు చేపట్టారు. వంతెన కుంగడంతో అంతర్రాష్ట్ర రాకపోకలు నిలిచిపోయాయి. పోలీసులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారు. జైనథ్, బేల మండలాల ప్రజలు ఆదిలాబాద్ వెళ్లాలంటే నిరాల, అడ మీదుగా ఆదిలాబాద్ మండలం లాండసాంగ్వి మీదుగా వెళ్లాలి. ఈ దారి గుండా వెళ్లాలంటే అవస్థలు పడాల్సిందే. దారి పొడవునా గుంతలమయంగా మారింది. ప్రతి రోజు ఉదయం పాఠశాలకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ కార్యాల యాల్లో విధులు నిర్వహించే అధికారులు ఈ దారిగుండా రావాలి. గుంతలను పూడ్చి మరమ్మతులు చేపడితే ప్రమాదాలు జరగకుండా ఉంటుంది. ఇక్కడ ఇప్పటికప్పుడే కొత్త వంతెన నిర్మించడం సాధ్యమా అనే ప్రశ్నలు మొదలయ్యాయి. జిల్లాలోని బేల నుంచి జైనథ్ మండలం భోరజ్ వరకు ఉన్న ఈ జాతీయ రహదారి విస్తరణ కోసం ఇప్పటికే రూ.490 కోట్లు మంజూరయ్యాయి. ఇందులో భాగంగా తరోడ వద్ద రూ.25 కోట్ల అంచనా వ్యయంతో హైలెవల్ వంతెనకు ప్రతిపాదించారు. ఇప్పుడున్న వంతెన కంటే 3 మీటర్లు ఎత్తులో ఈ వంతెన నిర్మించనున్నారు. కాకపోతే దీనికోసం టెండర్ల ప్రతిపాదన, టెండర్ల నిర్వహణకు నాలుగు అయిదు నెలల సమయం పడుతుందని అధికా రుల అంచనా. ఆ తరువాత వంతెన పనుల మొదలెట్టి పూర్తిచేయాలంటే ఏడాది వరకు సమయం పడుతుందని పేర్కొంటున్నారు. అప్పటి వరకు ప్రజలకు ఇబ్బందులు తప్పేలా లేవు. వంతెన పరిశీలన కోసం ఒకటి రెండు రోజుల్లో అధికారుల బృందం రానుంది. ఈ మేరకు జాతీయ రహదారుల డీఈ సుభాష్, జేఈ భూపేష్‌లు ఆదివారం వంతెనను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక అందించారు. ప్రత్యా మ్నాయ మార్గం కోసం జైనథ్ మండలం నిరాల నుంచి ముక్తాపూర్, అడ, ఆదిలాబాద్ మండలం అర్లి, లాండసాంగ్వి గ్రామాల మీదుగా ఆదిలాబాద్‌కు ఉన్న రహదారిని ఉయోగించుకునేలా ప్రతిపాదించారు. ప్రస్తుతం కుంగిపోయిన వంతెనను తాత్కాలికంగా ఉపయోగించవచ్చా? లేదా? అనేది కమిటీ నిర్ధారించనుంది.

# అసంపూర్తి సర్వీసు రోడ్డుతో అవస్థలు




చౌటుప్పల్ :చౌటుప్పల్ పురపాలిక కేంద్రంలో సర్వీసు రోడ్డు అసంపూర్తిగా ఆగిపోయింది. మల్కాపురం నుంచి నందిగామ వరకు జాతీయ రహదారిని నిర్మించిన జీఎంఆర్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణ గుత్తేదారు సంస్థ ఈ పనిని పూర్తి చేయాల్సి ఉంది. వారు స్థానికంగా 2014లో సర్వీసు రోడ్డును జాతీయ రహదారికి ఇరువైపులా నిర్మించారు. స్థానికులు కొందరు తమ సొంత స్థలం అంటూ అభ్యంతరం తెలపడంతో స్థానికంగా బస్‌స్టేషన్ పక్కన సమాధులు ఉన్న చోట, కళాంజలి దుకాణం ప్రాంతంలో తారు రోడ్డు వేయలేదు. లక్కారంలో అడ్డుగా ఉన్న దర్గా విషయంలో ముతవలి అభ్యంతరం చెప్పడంతో సర్వీసు రోడ్డు నిర్మించకుండా వదిలేశారు. దీంతోపాటు స్థానికంగా చెరువు అలుగు నుంచి విడుదలయ్యే వరద నీరు పారేందుకు ప్రత్యేకంగా కాలువలు నిర్మించలేదు. దీంతో రెండేళ్ల క్రితం అలుగు నుంచి విడుదలైన వరదనీరు సర్వీసు రోడ్డును ముంచెత్తింది. ఇళ్లు జలమయం అయ్యాయి. చెరువు అలుగు ప్రదేశం నుంచి వలిగొండ చౌరస్తా వరకు సర్వీసు రోడ్డును పురపాలిక ఆధ్వర్యంలో పొక్లెయిన్‌తో తవ్వి వరద నీటిని డ్రైనేజీలోకి మళ్లించాల్సి వచ్చింది. ఆ గోతులు అలాగే ఉన్నాయి. సర్వీసు రోడ్డు నిర్మాణం పూర్తి కాలేదు. పాదచారులు, వాహనదారులు నిత్యం నరకయాతన పడుతున్నారు. చౌటుప్పల్–లక్కారం మధ్య రాకపోకలకు సర్వీసు రోడ్డు నిర్మాణం పూర్తి చేయలేదు. దీంతో దర్గా ఎదుటి నుంచి మళ్లీ సర్వీసు రోడ్డులోకి హైవేపై రాంగ్ రూట్‌లో వంద మీటర్ల దూరం వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. దర్గా సమీపంలో ట్రాఫిక్ పోలీసులు మాటు వేసి రాంగ్‌రూట్‌లో వచ్చావంటూ ఫొటో తీసి జరిమానా చలాన్లను ద్విచక్రవాహనదారుల ఇళ్లకు పంపుతున్నారు. ఇది నిత్యం ఇక్కడ ఎదురయ్యే సమస్య. రెండోది...వివిధ అవసరాల కోసం ఇళ్ల నుంచి రోడ్డుపైకి వచ్చిన వాహనదారులు వారి వాహనాలను నిలిపేందుకు పట్టణ కేంద్రంలో పార్కింగ్ స్థలాలను ఎక్కడా కేటాయించలేదు. దీంతో గత్యంతరం లేక సర్వీసు రోడ్డు పక్కన నిలుపుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు ఆ వాహనాల ఫొటోలు తీసి జరిమానా విధిస్తున్నారు. సర్వీసు రోడ్డు నిర్మాణం పూర్తి చేసినా, తమకీ జరిమానాలు తప్పేవని వాహనదారులు లబోదిబోమంటున్నారు. జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా చౌటుప్పల్‌లో ఇరువైపులా సర్వీసు రోడ్డును నిర్మించాల్సిన బాధ్యత మా సంస్థదే. 2014లో సర్వీస్ రోడ్డు నిర్మాణం చేస్తున్న సమయంలో స్థలం విషయంలో అభ్యంతరం వచ్చింది. కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో పనులు ఆపేశాం. కోర్టు నుంచి ఆదేశాలు వస్తే అసంపూర్తి సర్వీసు రోడ్డును పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్నాం.

# అమలుకాని నిషేధం..ఆగని ప్లాస్టిక్ వినియోగం



భైంసా:పాలిథిన్ ప్రభావంతో ప్రజలు, ఇతర జీవాల ఆరోగ్యానికి నష్టదాయకమని గుర్తించిన ప్రభుత్వం వాటి వినియోగాన్ని నిషేధించింది. వాటితో తయారయ్యే వస్తువుల వ్యర్థాలతోనూ పర్యావరణం దెబ్బతిని ప్రకృతి వైపరిత్యాలకు దారితీస్తోంది. పాలిథ్విన్ వాడకంతో ఎ దురయ్యే అనర్థాలపై అవగాహన కల్పించినా జనంలో మార్పు రావ డం లేదని పర్యావరణ హితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యులు ఉండడంతో అవగాహన లేక వినియోగిస్తున్నారు. ప్లాస్టిక్ వినియోగం యోగక్షేమం కాదని తెలిసినా పట్టణ వాసులు, విద్యావంతులు, ఉద్యోగులు అదే బాటలో వెళ్తున్నారు. మార్కెట్‌నుంచి వస్తువులు, సరకులను దుకాణ దారులు ఇచ్చే ప్లాస్టిక్ సంచుల్లో తెచ్చుకోవడం పరిపాటిగా మారింది. మరోవైపు హోటళ్లు, కర్రీ పాయింట్‌ల నుంచి వేడి ఆహార పదార్థాలు, కూరలు, సాంబారు, ఛాయ్, కాఫీలను పాలిథ్విన్ పొట్లాల్లో తెచ్చుకుని ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. 2022 జులైలో 75 మైక్రాన్ల లోపు ప్లాస్టిక కవర్లను ప్రభుత్వం నిషేధించగా డిసెంబరులో 121 మైక్రాన్ల ఉత్పత్తులను నిషేధిత జాబితాలో చేర్చింది. అమలులో అధికారులు మొక్కుబడిగా ఒకటి రెండు సమావేశాలు నిర్వహించి ఇక బాధ్యత తీరిపోయిందని మళ్లీ అటు వైపు దృష్టి సారించక పోవడంతో ప్లాస్టిక్ విక్రయాలు, వినియోగం కొనసాగుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారుల తనిఖీలు, జరిమానాలు నామమాత్రమే అయ్యాయి. పాలిథిన్ నిషేధంపై అధికారులు, విద్యావంతులు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు ముందుకొచ్చి ఉద్యమంలా ప్రజా చైతన్య కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరముంది. ప్లాస్టిక్ ప్రభావంతో జరిగే అనర్థాలను ప్రజలకు వివరించాలి. దుకాణదారులు, హోటళ్ల యజమానులు, కూరగాయలు, పండ్ల విక్రేతలతో అధికారులు సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలి. ప్రతి ఒక్కరిలో మార్పు రావాలి. ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలి. సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించే కృషి చేయాలి. పేపర్ టీకప్పు. విస్తరాకులపై పలుచని పాలిథిన్ పొర ఉంటుంది. వేడి పదార్థాలు వేసినప్పుడు ఆ పొర కరిగి మనం తీసుకనే పదార్థంలో కలిసి కడుపులోకి చేరి అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని నిపుణులు తెలుపుతున్నారు. వేడి పదార్థాలు, పాలు, పెరుగు వంటి వాటికి డబ్బాలు, గిన్నెలు భోజనానికి పళ్లాలు వినియోగించాలని సూచిస్తున్నారు.

# టెండర్లు కొలిక్కి వచ్చేదెన్నడు?



మహబూబ్‌నగర్ : దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించలేదన్న చందంగా మారింది రహదారుల పరిస్థితి.. కొన్నేళ్లుగా వర్షాలకు దెబ్బతిన్న ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖల రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని నిశ్చయించిన ప్రభుత్వం ఆమేరకు నిధులు మంజూరు చేసింది. వీటితో గతుకుల రహదారులకు మహర్దశ వచ్చిందని ప్రజలు, వాహనదారులు సంబరపడ్డారు. అయినా పరిస్థితిలో ఇప్పటివరకూ ఎలాంటి మార్పూ రాలేదు. మరమ్మతులు కేవలం ప్రకటనలకే పరిమితమయ్యాయి. 2021–22 వార్షిక ప్రణాళిక ప్రకారం రెండు నెలల క్రితం నిధులు మంజూరైనా టెండర్ల ప్రక్రియ ఓ కొలిక్కి రాకపోవడంతో రహదారుల అభి వృద్ధికి అడుగులు ముందుకు పడడం లేదు. గతంలో పనులు చేపట్టిన గుత్తేదారులకు బిల్లుల చెల్లింపులో జాప్యమే ఇందుకు కారణమని సంబంధిత అధికారుల ద్వారా తెలిసింది.వనపర్తి జిల్లాలోని పెద్ద మందడి, ఖిల్లాగణపురం మండలాల్లోని వివిధ గ్రామాలకు వెళ్లే ఆర్ అండ్‌బీ రహదారులు అనేక చోట్ల దెబ్బతినడంతో రెండు, మూడేళ్లగా వీటిపై ప్రయాణాలు నరకప్రాయంగా మారాయి. ఖిల్లాగణపురం మండలంలోని సోలీపూర్, మానాజీపేట, శాపూర్, ఖిల్లాగణపురం, రోడ్డు మీదితండా, తిర్మలాయపల్లి శివారు వరకు రహదారిపై అడుగడుగునా ఏర్పడిన గుంతలతో తీవ్ర అవస్థలు పడాల్సి వస్తోందని వాహనదారులు వాపోతున్నారు. పెద్దమందడి మండలంలోని గట్టఖానాపూర్, ఊరంచుతండాల మీదుగా వెల్టూరు వరకు దాదాపు పది కిలోమీటర్ల మేర రోడ్డు దెబ్బతిని, పరిస్థితి అధ్వానంగా మారింది. వీటితోపాటు ఇతర గ్రామాలకు వెళ్లే రోడ్లు కూడా గుంతలమయంగా మారాయి. వనపర్తి జిల్లాకేంద్రంలోని ఆర్టీసీ డిపో నుంచి పదిహేను నిమిషాలకో బస్సు చొప్పున ప్రయాణిస్తుంటుంది. ఈ మండలాల నుంచి ఇతర ప్రాంతాలకు ప్రయాణించే కార్లు, ఆటోలు, ద్విచక్రవాహనాలతో పాటు ఇతర భారీ వాహనాల సంఖ్య కూడా అధికంగానే ఉంటుంది. దెబ్బతిన్న రోడ్లపై ఎప్పుడు ఎక్కడ ఏ ప్రమాదం చోటుచేసుకుంటుందోనన్న భయాందోళనల మధ్య ప్రయాణించాల్సి వస్తోందని వాహనదారులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# గిరి' రైతులను ఊరిస్తున్న త్రీఫేజ్ కరెంట్!



ఆదిలాబాద్:ఉచిత త్రీఫేజ్ విద్యుత్తు కనెక్షన్ల కోసం ఎంపికైన ఆదివాసీ గిరిజన రైతులకు త్రీఫేజ్ విద్యుత్తు సౌ కర్యం కల్పించడంలో చేన్ల వరకు విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేయడంతోపాటు తీగలు అమర్చడం, ముగ్గురు, నలుగురు రైతులుంటే వారిని కలిపి 25 కేవీఏ, అయిదు నుంచి 10 మంది వరకు ఉంటే వారి కోసం 63 కేవీఏ, 10 నుంచి 100 మంది రైతుల వరకు 100 కేవీఏ నియంత్రికలను ఏర్పాటు చేయాల్సి ఉంది. దీని కోసం అవసరమైన నిధులను ఐటీడీఏ ద్వారా నేరుగా తెలంగాణ ఉత్తర విద్యుత్తు పంపిణీ సంస్థ(టీఎస్ఎన్‌పీడీసీ ఎల్)కు చెందిన అధికారులకు డీడీల రూపంలో చెల్లిస్తోంది. అటవీశాఖ అనుమతులు లేకపోవడంతో పనుల్లో తీవ్ర జా ప్యం జరుగుతోంది. ఉమ్మడి జిల్లాలోని 200 గ్రామాలు రిజర్వు అటవీ ప్రాంతంలో ఉన్నాయని వాటిలో అనుమతి లేదని అటవీశాఖ అభ్యంతరం తెలపడంతో పనులు నిలిచిపోయాయి. ఇంకా 49 గ్రామాలలో పనులు కొనసాగుతున్నాయి. ఉట్నూరు మండలం హీరాపూర్, దొంగచింత, శాంతపూర్, బాబాపూర్, కామాయిపేట గ్రామాలు అటవీ ప్రాంతంలో ఉన్నాయని అక్కడ పనులు చేయడానికి అటవీశాఖ అనుమతి ఇవ్వలేదు. ఇచ్చోడ మండలంలోని దాబా, బాబ్జిగూడ, గోండుగూడ గ్రామాలలోనూ పనులు నిలిచిపోయాయి. సిరికొండ మండలం పోచంపల్లి, రిమ్మా, చీమన్‌గోంది, కొలాంగూడలలో ఆగిపోయాయి. కెరమెరి, తిర్యాణి, సిర్పూరు(యు) మండలాలలోని గ్రామాలలో అటవీశాఖ అనుమతి లేదని పనులను అడ్డుకుంది. నిర్మల్ జిల్లాలోని పెంబి, ఖానాపూర్, కడెం మండలాలల్లోని గ్రామాల్లో ప్రభుత్వం అడ్డుకుంది. ఈయన ఉట్నూరు మండలం శాంతాపూర్‌కు చెందిన ఆదివాసీ రైతు మాన్కు. ఈయనకు మూడెకరాల వ్యవసాయ భూమి ఉంది. త్రీఫేజ్ కరెంటు సదుపాయం లేక వర్షాధారంగానే సేద్యం చేయాల్సిన పరిస్థితి. వీరి గ్రామానికి త్రీఫేజ్ కరెంటు సౌకర్యం మంజూరైనా అటవీశాఖ అనుమతి లేదని పనులను అడ్డుకుంది. ఇది ఉదాహరణ మాత్రమే. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వందలాది మంది గిరిజన రైతులకు ఎదురుచూపులు తప్పడం లేదు. అటవీశాఖ అభ్యంతరాలతో 200 గ్రామాలలో నిలిచిపోయిన పనులను ప్రారంభించేందుకు కావాల్సిన అనుమతుల కోసం ప్రత్యేకంగా కృషి చేస్తున్నాం. అటవీశాఖ ఉన్నతాధికారులకు సమస్యను వివరించాం. అనుమతి రాగానే పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటాం.


# బాల్య వివాహాలను రూపుమాపాలి!



కామారెడ్డి : బాల్య వివాహాలను రూపుమాపాలని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టరేట్‌లోని కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో బాలరక్ష భవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న అనాళ పిల్లల వివరాలను అంగన్‌వాడీ కార్యకర్తలు సేకరించాలని తెలిపారు. అనాథ పిల్లలకు ధ్రువీకరణ పత్రం వచ్చిందా లేదా తెలుసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో అనాథ పిల్లల కోసం సీట్లు ఉంటాయని తెలిపారు. అనాథ పిల్లలు వసతి గృహాల్లో ఉండి ఉన్నత విద్యను పూర్తిచేసే విధంగా అధికారులు చూడాలని తెలిపారు. ఎవరైన పిల్లలను భిక్షాటన చేయిస్తే వారిని పట్టుకుని చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పదో తరగతి పూర్తి చేసిన అనాథ బాలికలు, పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాలు పొందవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని అనాథ బాలికలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విద్యుత్ ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులతో కలిసి ప్రమాదాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విద్యుత్ పొదుపుపై వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్‌ను ఆదా చేయుటకు వినియోగదారులు పాటించాల్సిన సూచనలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఎస్‌సీ రమేష్‌బాబు, డీఈ సాలియా నాయక్, వెంకట రంగయ్య, ఏడీఈలు జవహర్ నాయక్, మల్లేష్, ఏఈ ప్రభాకర్, ధర్మారెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.


# అట్టహాసంగా అయ్యప్ప ఆలయ వార్షికోత్సవ వేడుకలు

ఖానాపూర్, : మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి, లలితాపరమేశ్వరి దేవాలయ అష్టమ వార్షికోత్సవ వేడుకలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. రెండు రోజుల పాటు ఈ వేడుకలను నిర్వహించినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు. వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా మొదటిరోజు ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 5 గంటలకు అమ్మవారికి, అయ్యప్ప స్వామికి నిత్యపూజా కార్యక్రమాలతో ప్రారంభమైన ప్రత్యేకపూజలు సా యంత్రం ఉత్సవమూర్తుల ఊరేగింపుతో ముగిశాయి. మహిళలచే కుంకు మార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారంతో వార్షికో త్సవ వేడుకలు ముగియనున్నాయి. చివరిరోజు మధ్యాహ్నం భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. సాయంత్రం 6 గంటల నుంచి ఆలయ ఆవరణలో చక్రవర్తుల పురుషోత్తమాచార్యులు ఆధ్వర్యంలో



మహాపడిపూజ నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వా హకులు కొత్తపల్లి సురేష్, ఏ.రాజన్న, అశోక్‌కుమార్‌లు తెలిపారు. ఆల యానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇక్కట్లు కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# పనుల లక్ష్యాలను అధిగమించాలి



వికారాబాద్ : అభివృద్ధి పనుల్లో అధికారులు సమన్వయంతో పని చేసి లక్ష్యాలను అధిగమించాలని జిల్లా జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.అభివృద్ధి కార్యక్రమాలు, గొర్రెల పంపిణీ, మన ఊరు-మన బడి, తాగునీటి సరఫరా తదితర అంశాలపై మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఎంపీవోలు, ఏపీవోలు, ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో చేపట్టిన పంచాయతీ భవన నిర్మాణాలు, మన ఊరు-మనబడి కింద చేస్తున్న పనులు, సీడీపీ, ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ప్రజోపయోగ పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలన్నారు. పంచాయతీల్లో ట్రాక్టర్ల ఈఎంఐలు పెండింగ్‌లో ఉన్నాయని చెబుతూ.. ఇప్పటికే 15వ ఆర్థిక సంఘం నిధులు పంచా య తీల ఖాతాల్లో వేయడం జరిగిందన్నారు. వెంటనే పంచాయతీలు పెండి ంగ్ ఈఎంఐలను చెల్లించాలని సూచించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ అవార్డులకు జిల్లా నుంచి 169 గ్రామాల ప్రతిపాదనలు పంపామని, పంచాయతీల్లో చేపట్టాల్సిన పనులేమైనా ఉ ంటే వెంటనే పూర్తిచేయాలని తెలిపారు. పారిశుధ్య, వ్యక్తిగత మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు, మురుగు కాలువలు వంటి పనులను మే 15 లోపు చేపట్టాలని సూచించారు. మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేసే నల్లాలకు తప్పనిసరిగా ఫ్లో కంట్రోల్ వాల్వ్‌లు బిగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధి హామీ పనులను వేగవంతం చేసేందుకు కూలీల సంఖ్యను సంఖ్యలో పెంచి చేపట్టిన పనులను సకాలంలో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రెండో విడత గొర్రెల పంపిణీకి డాక్యుమెంటేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. లబ్ధిరుల వాటా(మార్జిన్ మనీ)ను పెంచేలా దృష్టి సారించాలని ఆదేశించారు. వికారాబాద్ జిల్లాలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా నిర్వహిస్తున్న బెస్ట్ అవైలబుల్ స్కూల్‌కు పాఠశాలల యాజమాన్యాలు దరఖాస్తు చేసుకోవాలని ఇన్‌చార్జి కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ 2023-24 విద్యా సంవత్సరానికి ఒకటో తరగతి డే స్కాలర్, ఐదో తరగతి రెసిడెన్షియల్‌కు ఎస్సీ విద్యార్థినీవిద్యార్థులను చేర్చుకునేందుకు ఆసక్తి గల ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరింత సమాచారం కోసం షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

# ఉపాధిహామీకి దూరం దూరం..




సిద్దిపేట : ఉపాధిహామీ పనులకు క్రమంగా ఆదరణ తగ్గుతున్నది. గతేడాదితో పోలిస్తే ఈ సంవత్సరం పనులకు వెళ్లే కూలీల సంఖ్య పూర్తిగా తగ్గింది. ఒకప్పుడు కూలీలు పూర్తిస్థాయిలో హాజరై పనిదినాలను పూర్తిచేసుకునేవారు. ఇప్పుడు సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా 30శాతం కూడా ఉపాధి కూలీలు పనికి వెళ్లడం లేదంటే అతిశయోక్తి కాదు. ఉపాధి హామీ పని ఇంతకుముందు స్టేట్ కమాండింగ్ కంట్రోల్‌లో ఉండేది ఇప్పుడు "ఎన్ఐసీ"కి వెళ్లడంతో కొత్తరూల్స్ వచ్చాయి. దీంతో చాలామంది కూలీలు ఆసక్తి చూపడం లేదు.సిద్దిపేట జిల్లాలో 2,10,849 జాబ్ కార్డులున్నాయి. జాబ్‌కార్డులో నమోదైన కూలీల సంఖ్య 4,39,396. ఇందులో కూలీకి వెళ్లే వారి సంఖ్య 2.10లక్షలు. గతేడాది ఏప్రిల్‌లో 62వేల మంది కూలీలు పనులకు వెళ్తే ఈ ఏడాది కేవలం 30వేల మంది మాత్రమే పనిచేశారు. సగటున కేవలం 15 నుంచి 20 శాతం మంది మాత్రమే ఉపాధి పనికి వెళ్తున్నారు. 100 రోజుల పనిదినాల సంఖ్య ఉన్నప్పటికీ కొంత మంది కూలీలు ఇ ప్పటికీ కొత్త పనులను ప్రారంభించలేదు. గతంలో ఉపాధిహామీ కూలీలు గ్రూపుగా ఏర్పడి తమకు కేటాయించిన పనిని గంట రెండు గంటల్లో పూర్తిచేసుకుని వచ్చి మరో పనికి వెళ్లేవారు. కానీ ప్రస్తుతం ఫొటో క్యాప్చర్ విధానం వల్ల సగటున కూలీ ఉపాధిహామీ పని వద్ద నాలుగు గంటలు వేచి ఉండాల్సిందే. ఉదయం పనికి వెళ్లగానే ఫొటో క్యాప్చర్ చేసుకుంటే, మళ్లీ నాలుగు గంటల తర్వాత ఫొటో క్యాప్చర్ చేసుకోవాలి. నాలుగు గంటలు అక్కడే ఉండలేక కూలీలు పని అంటేనే ఆసక్తి చూపడం లేదు. గతంలో కంటే కూలి కూడా చాలా తక్కువగా రావడం కూడా ఒక కారణం. ఒకప్పుడు 272 రూపాయలు చెల్లించేవారు. ఇప్పుడు రూ.178 మాత్రమే ఇస్తున్నారు. ఇక ఉపాధిహామీ స్టేట్ గవర్నమెంట్ కంట్రోల్‌లో ఉన్నప్పుడు మార్చిలో రూ.25, ఏప్రిల్, మే నెలలో రూ.30 కూలి అదనంగా జమయ్యేది. కానీ ప్రస్తుతానికి అందడం లేదు. వేసవిలో అదనపు కూలి పడకపోవడంం, తాగునీరు, గడ్డపార, ఇతర సౌకర్యాలు లేకపోవడంతో ఆసక్తి చూపడం లేదు. కూలీలను అధిక సంఖ్యలో పనికి తీసుకురావాలన్న అధికారుల ప్రయత్నాలు కొత్తరూల్స్ ముందు పనిచేయడం లేదు. గతంలో ఉపాధి పనికి వెళ్తే గంటో, రెండు గంటలో పనిచేసుకుని వచ్చేవాళ్లం. కూలి కూడా సకాలంలో అందేవి. కానీ ఇప్పుడు నాలుగు గంటలు పనిచేయాలంటున్నరు. ఇంత చేసినా రూ.200 పడడం లేదు. ఆ నాలుగు గంటల సమయంలో బయట కూలికి వెళ్తే రూ.300 వస్తాయి. కొత్తగా రూల్స్ తీసుకొచ్చి ఉపాధిహామీ పనిని కష్టం చేశారు.

# మెదక్ జిల్లాకేంద్రంలో కనిపించని ఫుట్‌పాత్‌లు

మెదక్ : జిల్లాకేంద్రం ఏర్పడ్డాక రోడ్డు విస్తరణ కోసం కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేసింది. తదుపరి 100 ఫీట్లమేర రోడ్డును విస్తరిస్తూ పనులను సైతం పూర్తి చేశారు. మధ్యలో డివైడర్ ఏర్పాటు చేసుకొని మున్సిపల్ ఆధ్వర్యంలో చెట్లను సైతం నాటించి పచ్చదనానికి ప్రాధాన్యతినిచ్చారు. వీటితో పాటు రోడ్డుకు రెండు వైపులా ప్రధాన మురికి కాలువ నిర్మించి పైకప్పును వేయడం జరిగింది. దీనిపై టైల్స్ వేసి పాదాచారులకు ఫుట్‌పాత్ ఏర్పాటు చేసేందుకు రూ. రెండు కోట్లను కేటాయించారు. మెదక్ జిల్లాకేంద్రంలో ప్రధాన రహదారి పక్కన ఏర్పాటు చేస్తున్న ఫుట్‌పాత్ యథేచ్ఛగా ఆక్రమణకు గురవుతున్నది. వారం క్రితం రూ. 2 కోట్లతో ప్రధాన రహదారి పక్కన ఫుట్‌పాత్ నిర్మాణ పనులు ప్రారంభించారు. గాంధీనగర్ నుంచి ప్రారంభించిన నిర్మాణ పనులు ఓవైపు కొనసాగుతుండగానే.. పూర్తయిన చోట ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తున్నారు. మార్కెట్ కమిటీ కమాన్, పాతబస్టాండ్, మున్సిపల్ ఆఫీస్ ఎదుట, ఎంజీరోడ్డు,



రాందాసచౌరస్తా, రామాలయం రోడ్డు, న్యూబస్టాండ్‌లకు వెళ్లే మార్గంలో ఫుట్‌పాత్ ఆక్రమణకుగురైంది. దుకాణాదారులు, చిరువ్యాపారులు సామగ్రిని ఫుట్‌పాతపైనే పెడుతున్నారు. కొన్నిచోట్ల ఫుట్‌పాత్‌పైనే వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. జిల్లాకేంద్రంలో వ్యాపార సముదాయాల వద్ద పార్కింగ్ సౌకర్యం ఎక్కడా కనిపించడం లేదు. రోడ్డు ఎత్తు తక్కువగా ఉన్నచోట ఏకంగా ఫుట్‌పాత్‌పైనే పార్కింగ్ ఏర్పాటు చేసుకుంటున్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలకూ సన్నబియ్యం



పెద్దపల్లి :ఇక నుంచి అంగన్‌వాడీ కేంద్రాల్లోనూ సన్న బియ్యంతో వండిన భోజనాలు పెట్టనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందుకు సంబంధించిన ఫైల్‌పై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ సంతకం కూడా చేశారు. వచ్చేనెల నుంచి అమలు చేసే అవకాశాలున్నాయి. దీంతో అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే వారి సంఖ్య మరింత పెరగనున్నది. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా ఆయా కేంద్రాల్లో నమోదై ఉన్నటువంటి గర్భిణులు, బాలింతలు, పిల్లలకు మధ్యాహ్నం పూట పోషకాలతో కూడుకున్న భోజనాన్ని అందిస్తున్నారు. భోజనంలో ప్రతిరోజు ఉడకబెట్టిన కోడిగుడ్డును అందిస్తున్నారు. అలాగే గ్లాస్ పాలను కూడా సరఫరా చేస్తున్నారు. మెనూ ప్రకారం పోషకాలు కలిగిన ఆకు కూరలు, పప్పు దినుసులు, ఇతర కూరగాయలతో వండిన భోజనాలను పెడుతుంటారు. జిల్లాలో 701 అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు 5 మినీఅంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఈ కేంద్రాల్లో 4,322 మంది గర్భిణులు, 4,481 మంది బాలింతలు, 3787 మంది 7 నెలల నుంచి ఏడాదిలోపు పిల్లలు, 15,110 మంది ఏడాది నుంచి మూడేళ్ల వరకు గల పిల్లలు, 8,891 మంది 3 నుంచి 6 ఏళ్ల వయస గల పిల్లలు ఉన్నారు. మొత్తం 36,591 మంది ఉన్నారు. వీరికి మధ్యాహ్నం భోజనం పెట్టేందుకు గాను ప్రభుత్వం ప్రతి నెలా 342 క్వింటాళ్ల బియ్యం కేటాయిస్తున్నది. ఈ కేంద్రాల్లో ఆరు మాసాల క్రితం వరకు దొడ్డు బియ్యంతో వంటిన భోజనాన్ని అందించారు. ఆ తర్వాత పోషకాలు కలిసిన ఫోర్టిఫైడ్ రైస్‌ను సరఫరా చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత 2015 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో అమలుచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం, ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాలు, ఎస్సీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల విద్యాలయాలు, మోడల్ స్కూళ్లు, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలకు దొడ్డు బియ్యంకు బదులు సన్న బియ్యం సరఫరా చేస్తున్నది. అప్పటినుంచే అంగన్‌వాడీ కేంద్రాలకు దొడ్డు బియ్యంకు బదులు సన్న బియ్యం సరఫరా చేయాలనే డిమాండ్ ఉంది. అంగ్‌వాడీ కేంద్రాలకు కేంద్ర ప్రభుత్వం ద్వారా బియ్యం సరఫరా అవుతున్నాయి. అధిక పోషకాలు ఉన్నాయనే కారణంగా ఇన్నాళ్లు దొడ్డు బియ్యంను సరఫరా చేశారు. ఆ తర్వాత ఫోర్టిఫైడ్ రైస్‌ను అందజేస్తున్నారు. అయితే ఈ బియ్యంతో వండిన భోజనాలను తినేందుకు గర్భిణులు, బాలింతలు కేంద్రాలకు రావడం లేదని గమనించిన ప్రభుత్వం సన్న బియ్యం సరఫరా చేయాలని నిర్ణయం తీసుకున్నది. రెండు రోజుల క్రితం ఏప్రిల్ 30న హైదరాబాద్‌లో నూతనంగా నిర్మించిన కొత్త సచివాలయం ప్రారంభించిన అనంతరం తమ కార్యాలయాల్లో కొలువుదీరిన మంత్రులు పలు ఫైళ్లపై సంతకాలు చేశారు. అందులో భాగంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అంగన్‌వాడీ కేంద్రాలకు సన్న బియ్యం సరఫరా చేసే ఫైలుపై సంతకం చేయడం గమనార్హం. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇకనుంచి సన్న బియ్యంతోనే భోజనాలు వండించనున్నారు. వచ్చేనెల నుంచే దీనిని అమలుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు వచ్చే నెలకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ సన్న బియ్యం కేంద్రాలకు కేటాయించనున్నది. సన్న బియ్యం సరఫరా చేయడం వల్ల జిల్లాలో ప్రభుత్వంపై నెలకు 7 లక్షల రూపాయల వరకు అదనపు భారం పడనున్నట్లు అంచనా వేస్తున్నారు. సన్న బియ్యం సరఫరా చేసేందుకు నిర్ణయం తీసుకోవడం వల్ల అంగన్‌వాడీ కేంద్రాలకు మరింత ప్రాధాన్యం పెరిగే అవకాశాలున్నాయి. గర్భిణులు, బాలింతలు, పిల్లల సంఖ్య పెరగనున్నది. సన్న బియ్యం సరఫరా చేయాలని తీసుకున్న నిర్ణయం వల్ల హర్షం వ్యక్తం అవుతున్నది.

# మరోసారి 5జీ స్పెక్ట్రమ్ వేలం.. ఉండే అవకాశం!





టెలికమ్యూనికేషన్ల శాఖ (డీఓటీ) మరోసారి 5జీ స్పెక్ట్రమ్‌ను వేలం వేయాలని భావిస్తోంది. 2024ల్లో ఇది ఉండే అవకాశం ఉందని డీఓటీ వర్గాలు వెల్లడించాయి. ఈ సారి 2.5 లక్షల కోట్ల విలువైన స్పెక్ట్రమ్‌ను వేలం వేయనున్నారు. 37 గిగాహెడ్జ్ పైగా ఉండే ఎయిర్ వేస్‌ను వేలం వేస్తారు. మొత్తం 11 బాండ్స్‌లో 600 మెగాహెడ్జ్ నుంచి 37 గిగా హెడ్జ్ వేలంలో ఉంచనున్నారు.

ఈ సారి వేలంలో రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్ రెండు కంపెనీలో పాల్గనే అవకాశం ఉందని భావిస్తున్నారు. తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వోడాఫోన్ ఐడియా ఈ సారి వేలానికి దూరంగా ఉండే అవకాశం ఉంది. మొదటి దఫా వేలంలో 5జీ స్పెక్ట్రమ్‌ను తీసుకున్నప్పటికీ వోడాఫోన్ ఐడియా ఇంత వరకు ఈ సర్వీస్‌లను లాంచ్ చేయలేకపోయింది. నిధుల కొరతే ఇందుకు ప్రధాన కారణం. 2024 నాటికి భారతీ ఎయిర్‌టెల్, వోడాఫోన్ ఐడియా కంపెనీలకు కొన్ని సర్కిల్స్‌లో లైసెన్స్ గడువు తీరనుంది. ఈ సర్కిల్స్‌లో ప్రధానంగా పశ్చిమ బెంగాల్, అస్సాం, బీహార్, ఒడిషా రాష్ట్రాలు ఉన్నాయి. ఈ సర్కిల్స్‌కు ఈ సారి వేలంలో డిమాండ్ చాలా పెరుగుతుందని భావిస్తున్నారు. 2022లో జరిగిన వేలంలో ఉత్తర ప్రదేశ్‌ల సర్కిల్‌కు లైసెన్స్ గడువు తీరిపోవడంలో వేలంలోలో గతం కంటే 80 శాతం అధిక రేటు వచ్చింది. మొదటిసారి వేలంలో ఎవరూ తీసుకోని స్పెక్ట్రమ్‌ను కూడా ఈ సారి వేలంలో ఉంచుతారు. 5జీ సర్వీస్‌లకు 3300 మెగాహెడ్జ్ బాండ్‌కు ఎక్కువ డిమాండ్ ఉండే అవకాశం ఉంది. మొదటి సారి వేలంలో ప్రభుత్వానికి 1,50,173 కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది. జియో 5జీ కోసం 88,078 కోట్ల రూపాయల విలువపై స్పెక్ట్రమ్‌ను కొనుగోలు చేసింది. భారతీ ఎయిర్ టెల్ 43,084 కోట్ల విలువైన స్పెక్ట్రమ్‌ను కొనుగోలు చేసింది. వోడాఫోన్ ఐడియా ఇందుకు 18,799 కోట్లు ఖర్చు చేసింది. అదానీ డేటా నెట్‌వర్క్ సంస్థ 212 కోట్ల విలువైన స్పెక్ట్రమ్‌ను కొనుగోలు చేసింది. ఈ సారి ప్రభుత్వ రంగ టెలికం సంస్థ బీఎస్‌ఎన్‌ఎల్ 700 మెగాహెడ్జ్ ,3300 మెగాహెడ్జ్, 26 గిగాహెడ్జ్ బాండ్‌ను కోరుతున్నది. ప్రభుత్వం ఈ స్పెక్ట్రమ్‌ను బీఎస్‌ఎన్‌ఎల్‌కు కేటాయిస్తే యూజర్లకు ఎంతో మేలు జరుగుతుంది. రెండు ప్రైవేట్ సంస్థలతో పోల్చుకుంటే ప్రభుత్వ రంగ సంస్థ యూజర్లకు తక్కువ రేటుకే 5జీ సర్వీస్‌లను అందించగలదని టెలికం రంగ నిపుణులు సూచిస్తున్నారు.

# నిధులున్నా.. రోడ్ల విస్తరణ పనులపై నిర్లక్ష్యం..!

నారాయణరావుపేట : గ్రామీణ ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ప్రభుత్వం నారాయణరావుపేట మండలం గోపులాపూర్‌లో రోడ్డు విస్తరణకు నిధులు కేటాయించినా.. పనుల్లో నిర్లక్ష్యం కనిపిస్తోంది. ఏడేళ్ల క్రితమే మంత్రి హరీశ్‌రావు నిధులు మంజూరు చేయించినా గ్రామంలోని ప్రజాప్రతినిధుల మధ్య ఏకాభిప్రాయం కుదరడం లేదు. రోడ్డు విస్తరణలో సుమారు 22 ఇళ్లు పాక్షికంగా, పూర్తిగా కోల్పోయే పరిస్థితి ఉన్నది. రోడ్డు విస్తరణ పనులు చేసేందుకు ఆర్అండ్‌బీ అధికారులు, కాంట్రాక్టర్లు సిద్ధంగా ఉన్నా ఇళ్లు పోయే బాధితులకు సరైన భరోసా ఇచ్చేందుకు గ్రామ ప్రజాప్రతినిధులు ముందుకురాకపోవడంతో పనులు నిలిచిపోతున్నాయి. రోడ్డు విస్తరణ పనులకు రూ.80 లక్షల నిధులు మంజూరై ఉన్నాయి. కాంట్రాక్టర్ అగ్రిమెంట్ గడువు కూడా రెండుసార్లు ముగిసింది. జక్కాపూర్ నుంచి నారాయణరావుపేట మండల కేంద్రం మీదుగా వెళ్లే వాహనాలకు గోపులాపూర్‌లో రోడ్డు విస్తరణ చేయకపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతున్నది. స్థానిక సంస్థల ఎన్నికలకు సంవత్సరం గడువున్నా గోపులాపూర్‌లో ఓట్ల అంచనాలు ఇప్పటికే మొదలయ్యాయి. గ్రామంలో చేపట్టాల్సిన రోడ్డు విస్తరణ పనుల్లో ముందుకొచ్చే నాయకులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు చీలిపోయే ప్రమాదం లేకపోలేదనే అంచనాలతో పనులకు ముందుకు రావడం



లేదనే ఆరోపణలు లేకపోలేదు. వెంటనే ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామాభివృద్ధికి పాటుపడాలని గ్రామస్థులు కోరుతున్నారు. రోడ్డు విస్తరణలో సుమారు 22 ఇళ్లు కోల్పోతున్నారు.

బాధితులు, గ్రామస్థులు సహకరిస్తే రోడ్డు విస్తరణ పనులు చేపడుతాం. రోడ్డు విస్తరణకు నిధులు ఉన్నాయి. ఇప్పటికే రెండుసార్లు విస్తరణ పనులకు కాంట్రాక్టర్‌తో అగ్రిమెం ట్ గడువు ముగిసింది. రోడ్డు విస్తరణ గురించి బాధితులతో భరోసా కల్పిస్తున్నాం. గ్రామంలో పండుగ ఉన్నందున పనులు చేపట్టలేదు. నెల రోజుల వ్యవధిలో మంత్రి సహకారంతో రోడ్డు పనులు పూర్తిచేసి గ్రామాభివృద్ధికి కృషిచేస్తాం.

## పంచాయతీ కార్యదర్శులకు

# ఉద్యోగ భద్రత కల్పించాలి

నల్లగొండ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ఉద్యోగ భద్రత కల్పిం చాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయ ప్రాంతంలో సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు మద్దతు తెలిపి ఆయన మాట్లాడారు. జిల్లా కేంద్రంలో సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్ మద్దతు తెలిపారు. మద్దిరాల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్నజూనియర్ పంచాయతీ కార్యదర్శులకు సీపీఎం జిల్లా నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు, పులుసు సత్యం మద్దతు తెలి పారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు సర్పంచ్‌లు చిలువేరు భవానీలింగరాజు, వెలుగు వెంకన్న, దామెర్ల వెంకన్న, బొబ్బిలి నర్సమ్మ పండ్లు పంపిణీ చేశారు. అర్వపల్లిలోని మండల పరిషత కార్యాలయం ఎదుట జూని యర్ పంచాయతీ కార్యదర్శులు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. కార్యక్రమంలో నవీనరెడ్డి, నెహ్రూనాయక్, రవీందర్‌రెడి పాల్గొన్నారు. ఆత్మకూర్‌లో



నిర్వహించిన సమ్మెలో అనూష, లింగయ్య, హరి కృష్ణ, రవీందర్, రఘురెడ్డి, ఉపేందర్, జరీనా బేగం, పాల్గొన్నారు. -మేళ్లచెర్వులో సమ్మె చేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు డీవై ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిళ్ల నవీన సంఘీభావం తెలిపారు. -పంచాయతీ కార్యదర్శుల శాంతియుత సమ్మెకు సర్పంచ పోరం మండల అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, చనుపల్లి సర్పంచ గురవయ్య, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లక్ష్మాల వెంకటప్పయ్య మద్దతు పలికారు.

# మత్స్యకార కుటుంబాల ఉపాధిపై తీవ్ర ప్రభావం



కూసుమంచి, : మంచినీటి చేపలకు నిలయమైన పాలేరు జలాశయంలో ఈ సంవత్సరం కూడా జలపుష్పాల వేట లేనట్లే కనిపిస్తోంది. మత్స్యశాఖలో అవినీతి, అక్రమాల కారణంగా రిజర్వాయర్‌లో చేపపిల్లల విడుదల నిలిపివే యడంతో జలాశయాన్ని నమ్ముకుని బతుకుతున్న సుమారు వెయ్యి మత్యకార కుటుంబాల ఆదాయానికి భారీగా గండిపడింది. వారు సుమారు రూ.5కోట్ల విలువైన ఆదాయాన్ని కోల్పోయారు. మత్స్యశాఖ అధికారుల కారణంగానే ఈ పరిస్థితి దాపురించింది. పలుచోట్ల చెరువుల్లో చేపపిల్లల విడుదలలో అక్రమాలు వెలుగుచూడటంతో పాలేరులో చేపపిల్లల విడుదల నిలిపేశారు. 2022లో పలుచోట్ల మత్స్యశాఖ అధికారులు చేపపిల్లల విడుదలలో అక్రమాలకు పాల్పడటంతో ఉన్నతాధికారులు చేపపిల్లల విడుల నిలిపివేశారు. ఈక్రమంలో సుమారు రూ.16లక్షల విలువైన 13.5లక్షల చేపపిల్లలు విడదల చేయాల్సి ఉండగా కేవలం 5లక్షలు మాత్రమే పోసి కార్యక్రమాన్ని నిలిపివేశారు. అదేవిధంగా ఎప్పుడూ రిజర్వాయర్‌లో రొయ్యపిల్లలను వదిలే ప్రైవేటు కాంట్రాక్టర్ రెండేళ్లుగా వదలడం లేదు. దాంతో ఒక్కో కుటుంబం సుమారు రూ.లక్షకు పైగా నష్టపోయారు. మత్స్యకారుల అభ్యున్నతికోసం రూ.కోట్ల విలువైన పథకాలు అమలు చేస్తున్నా మని ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో అమలు జరగడంలేదు. వర్షాకాలం వచ్చిందే తడవుగా కోట్ల చేపపిల్లలు చెరువుల్లో వదులుతున్నట్లు ఫోటోలకు పోజులిస్తున్న ప్రజాప్రతినిధులు ఆ తర్వాత అటువైపు కన్నెత్తికూడా చూడటంలేదు. దీంతో ఈ సంవత్సరం షికారు లేకపోవడంతో మత్స్యకారుల ఉపాధిపై తీవ్ర ప్రభావం పడనుంది. పాలేరు జలాశయంలో ముఖ్యంగా రొయ్యల వేట ఎక్కువగా సాగుతుంది. ఇక్కడ లభించేది మంచినీటి రొయ్య కావడంతో విదేశాల్లో ఎక్కువ డిమాండ్ ఉంటుంది. ఏప్రిల్‌లో పాలేరు జలాశయం నుంచి సాగర్ ఆయకట్టుకు నీటిని నిలిపివేసిన అనంతరం షికారు మొదలవుతుంది. ఖమ్మం జిల్లా మత్స్యకారులే కాకుండా పరిసర సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలకు చెందిన మత్స్యకారులు కూడా ఇక్కడ చేపల, రొయ్యల వేట సాగిస్తుంటారు. జలాశయంలో పెంచే తెల్ల చేపపిల్లలను ప్రభుత్వం ఖర్చు భరిస్తుండగా.. రొయ్యపిల్లలను గత దశాబ్దాలుగా ఆంధ్రా ప్రాంతానికి చెందిన కాంట్రాక్టర్, సొంత ఖర్చుతో వదులుతుంటాడు. ఇవి పెరిగిన అనంతరం వేటాడే సమయంలో రొయ్యలను మత్స్యసొసైటీతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం జాలర్లు సదరు కాంట్రాక్టర్‌కే విక్రయించాల్సి ఉంటుంది. అదేవిధంగా మత్స్యకారులు రొయ్యలు, చేపల వేటకు అవసరమైన సామగ్రిని తయారు చేసుకునేందుకు కొంత పెట్టుబడులు పెడుతుంటాడు. రెండేళ్లుగా కాంట్రాక్టర్ రొయ్యపిల్లను వదలకపోవడంతో మత్స్యకారుల ఆదాయానికి గండిపడింది. ఎగుమతులు సరిగా లేకపోవడంవలనే కాంట్రాక్టర్ రొయ్య పిల్లలను వదల్లేదని తెలిసింది. ఏటా ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో రొయ్యపిల్లలను రాజమండ్రి ధవళేశ్వరం నుంచి రూ.20 లక్షలు వెచ్చించి తీసుకవచ్చి పిల్లలను పాలేరు జలాశయంలో వదులుతుంటారు. గత రెండేళ్లుగా ఎగుమతులు సరిగా లేకపోవడంతో కాంట్రాక్టర్‌కు నష్టం వాటిల్లిందని తెలిసింది. ఈ సంవత్సరం కూడా అలానే ఉంటుందనే అనుమానంతో పిల్లలను వదల్లేదని సమాచారం. అంతేకాకుండా నిబంధనల ప్రకారం కాంట్రాక్టర్‌కే రొయ్యలు విక్రయించాల్సి ఉండగా కొందరు మత్స్యకారులు బయటి మార్కెట్‌లో విక్రయించుకోవడం కూడా కాంట్రాక్టర్ రోయ్య పిల్లలు వదలక పోవడానికి ఒక కారణంగా చెబుతున్నారు.

# మున్సిపాలిటీలో అభివృద్ధి చిచ్చు

మంచిర్యాల : మంచిర్యాల మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల విషయమై చిచ్చురేగింది. పాలకపక్షం వైఖరికి నిరసనగా అధికార పార్టీ కౌన్సిలర్లే బయటకు వెళ్లిన సంఘటనచోటు చేసుకుంది. పనుల కేటాయింపులో వివక్షను నిరసిస్తూ సమావేశంలోనే బీఆర్ఎస్ కౌన్సిలర్లు చైర్మన్, కమిషనర్‌ను నిలదీసినంత పని చేశారు. మున్సిపల్ సా?ధారణ సమావేశాన్ని చైర్మన్ పెంట రాజయ్య అధ్యక్షతన ఏర్పాటు చేశారు. మొత్తం 36 అంశాలతో ఎజెండాను రూపొందించారు. సమావేశం ప్రారంభం కాగానే ఓ వైపు ఎజెండా చదువుతుండగా, మరోవైపు బీఆర్ఎస్ కౌన్సిలర్లు రిజిస్టర్‌లో సంతకాలు చేసి బయటకు వెళ్లిపోయారు. కనీసం తమకు కేటాయించిన సీట్లలో కూడా కొందరు కూర్చోలేదని సమాచారం. దాదాపు 10 మంది కౌన్సిలర్లు ఒకేసారి వెళ్తుం డటం గమనించిన చైర్మన్ వారిని వారించేందుకు ప్రయత్నించినా పనులు ఉన్నాయంటూ జారుకున్నారు. సమావేశానికి వెళ్తే ఏముంది పనులు ఎక్కడ కేటాయించాలో ముందే నిర్ణయించి ఉంటారు ఈ మాత్రానికి సమయం వృథా చేసుకోవడం ఎందుకని వచ్చేసినట్లు కొందరు కౌన్సిలర్లు పేర్కొనడం గమనార్హం. అధికార పార్టీలో ఉన్నందున కొందరు కౌన్సిలర్లు మౌనం వహించగా, మరికొందరు సమావేశంలోనే బహిరంగంగా సమస్యలపై ఏకరువు పెట్టడం కొసమెరుపు. సాధారణ సమావేశం సందర్భంగా 31వ వార్డు కౌన్సిలర్, అధికార పార్టీకి చెందిన సురేష్ బల్దవా ఆగ్రహంతో ఊగిపోయారు. తన వార్డులో సమస్యలు పరిష్కరించాలని ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదం టూ నిలదీశారు. ఓవర్ బ్రిడ్జి వద్ద కాలేజ్ రోడ్డులో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక మురుగు నీరంతా రోడ్డుపై పారుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్న విషయాన్ని అనేక సార్లు సమావేశంలో చర్చించినా ప్రయోజనం లేదని ఆవేదన చెందారు. ఆ ఏరియాలో డ్రైనేజీ నిర్మిం చడంలోనూ నిర్లక్ష్యం వహిస్తున్నారని దుయ్యబట్టారు. పాత రైల్వే గేటు సమీపంలో పోసిన మట్టి కుప్పల కారణంగా వర్షం నీరు నిలిచి దుర్వాసన వస్తుందని, దోమలు వృద్ధి చెంది ప్రజలు అనారోగ్యాల బారిన పడుతు న్నారని



చాలా సార్లు చైర్మన్, అధికారుల దృష్టికి తీసుకుపోయానని, అయినా పట్టించుకోవడం లేదని వాదించారు. అభివృద్ధి జరుగకపోవడంతో ప్రజలకు సమాధానం చెప్పలేకపోతున్నానని మనస్తాపం చెందారు. అధి కార పార్టీలో ఉన్నా నిధులు కేటాయించడంలో వివక్ష ఎందుకని ప్రశ్నించారు. మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డులో అత్యంత దయనీయమైన పరిస్థితులు నెలకొ న్నాయి. కాంగ్రెస్ కౌన్సిలర్‌గా గెలుపొందిన నాంపల్లి మాధవి సంవత్సరం క్రితం బీఆర్ఎస్‌లో చేరారు. అ?ధికార పార్టీలో చేరినప్పటికీ పనులు కేటాయించడంలో వివక్ష అలాగే కొనసాగుతున్నదనే నైరాశ్యంలో ఉన్నారు.సంవత్సర కాలంగా రూ.10వేల పనులు కూడా చేయలేదని, వార్డులో అసలు అభివృద్ధి అనేదే జరగడం లేదని మదన పడుతున్నారు. ఇదిలా ఉండగా రూ.30 లక్షల అంచనాతో వార్డులో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి టెండర్లు ఆహ్వానించారు.భాగంగా గత నెల 30న ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు పనులకు శంకుస్థాపన చేశారు. అయితే నెల రోజులు గడిచినా పనులకు మోక్షం కలగకపోవ డంతో మనస్తాపంతో సమావేశంలో నుంచి బయటకు వెళ్లినట్లు తెలి సింది. రూ.30 లక్షల పనులకు శంకుస్థాపన సమయంలో సంబంధిత కాంట్రాక్టరు హాజరుకాక పోవడంతోనే అనుమానం వచ్చినట్లు ఇతరులతో వాపోయినట్లు సమాచారం.

# ఉన్నత విద్యా వ్యవస్థ పతనమే..!

కోజికోడ్ : దేశంలో ఉన్నత విద్యా వ్యవస్థలో ప్రమాణాలను కేంద్ర ప్రభుత్వం దిగజారుస్తోందని ప్రముఖ ఆర్థికవేత్త ప్రభాత్ పట్నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. తిరువనంతపురంలోని ఏకేజీ సెంటర్ ఫర్ స్టడీ అండ్ రీసెర్చ్, కోజికోడ్‌లోని కేలూటన్ సెంటర్ ఫర్ స్టడీ అండ్ రీసెర్చ్ సంయుక్తంగా విద్యపై నిర్వహించిన మూడు రోజుల సెమినార్‌ను ఆయన ప్రారంభించారు. విద్యార్థి ఏం తెలుసుకోవాలి, ఏం తెలుసుకోకూడదనే విషయంలో ఏకపక్ష జోక్యం చాలా ఎక్కువగా వుందని పట్నాయక్ తెలిపారు. "ఇటువంటి మార్పులు పాఠ్యపుస్తకాల్లో ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. చార్లెస్ డార్విన్ సిద్ధాంతం ఎక్కడా కనిపించదు, మొఘల్ సామ్రాజ్యం ఊసే వుండదు, దేశంలో దారిద్ర్యం మాటే లేదు. స్వాతంత్ర్యోద్యమంలో ప్రభావవంతమైన పాత్ర పోషించిన మౌలానా అబ్దుల్ కలామ్ అజాద్ గురించి చర్చే లేదు." అని ఆయన పేర్కొన్నారు.మరో స్థాయిలో చూసినట్లైతే, విద్యాబోధనతో అస్సలేమాత్రం సంబంధం లేని వ్యక్తులను యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లుగా లేదా ఫ్యాకల్టీ సభ్యులుగా చేస్తున్నారు. "ఢిల్లీ యూనివర్సిటీలో, ఏండ్ల తరబడి తాత్కాలిక హోదాలో బోధిస్తున్న అనుభవజ్ఞులైన వారి స్థానంలో ఆర్ఎస్ఎస్, బీజేపీలకు సన్నిహితులైన వారిని నియమిస్తున్నారు." అని ఆయన విమర్శించారు. కేంద్ర నూతన విద్యా విధానాన్ని ప్రస్తావిస్తూ, గత విద్యా విధానాల ప్రస్తావన లేకుండానే దీన్ని తీసుకువచ్చారని విమర్శించారు. "గతంలోని వాటికన్నా మెరుగైన రీతిలో తీసుకువస్తున్నామనే కాకుండా, విద్య పట్ల ప్రస్తుత గుత్తాధిపత్య ధోరణిని ప్రజల ముందు ప్రతిబింబించేలా ఈ విద్యా విధానం వుంది. భారత రాజకీయాల్లో ప్రస్తుత గుత్తాధిపత్యాన్ని కార్పొరేట్-హిందూత్వ కూటమి అనుసరిస్తోంది. నయా ఉదారవాదం, నయా ఫాసిజం మధ్య పొత్తు ద్వారా వ్యక్తమవుతున్న అంతర్జాతీయ పోకడల్లో ఇదొక భాగంగా కూడా వుంది." అని ఆయన పేర్కొన్నారు. రాజకీయాల్లో, సమాజంలో ఈ



కూటమి స్థానాన్ని మరింత బలోపేతం చేయాలన్నదే ప్రస్తుత విధానం లక్ష్యంగా వుంది. "ఇటువంటి కూటమి సమాజంలోని ఏ విమర్శనాత్మక ఆలోచననైనా లేదా సృజనాత్మకతనైనా ధ్వంసం చేయగలదు. సమాజంలో విమర్శనాత్మకంగా ఆలోచించే వారిని అణగదొక్కడం వారిని జాతి వ్యతిరేక శక్తిగా పేర్కొనడం నయా ఉదారవాద, నయా ఫాసిస్ట్ కూటమి ప్రయోజనంగా వుంది. విద్యా కార్యకలాపాల పరిధి నుంచి సాధారణ ప్రజలు మినహాయించబ డుతున్నారు. విశ్వవిద్యాలయాల కోసం నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్ష అనేది విశ్వవిద్యాలయ ప్రవేశ వ్యవస్థను ఒక వ్యాపార వస్తువుగా మార్చడానికి దారి తీస్తోందని అన్నారు. "మీకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష వుంటే, కోచింగ్ తరగతులు వుండాలి, దాని కోసం మీరు డబ్బు చెల్లించాలి, ఇంతా చేస్తే మీ తుది ఫలితాలు మీరు అడ్మిషన్ పొందడానికి సరిపడా వుండవు, నిరుపేద నేపథ్యంకలిగిన ఒక విద్యార్థి వద్ద కోచింగ్ క్లాస్‌లకు వెళ్లడానికి సరిపడా డబ్బువుండదు" అని పట్నాయక్ పేర్కొన్నారు. రిజర్వేషన్ రేంజ్ అనేది విద్యా విధానంలో ప్రస్తావించని కారణంగా రిజర్వేషన్ ప్రయోజనాలను తిరస్కరించడం మరో అంశంగా వుందన్నారు.

## సాహిత్యంతోనే నైతిక,
# మానవీయ విలువల నిర్మాణం

వికారాబాద్ :సాహిత్యంతోనే సమాజంలో నైతిక, మానవీయ విలువల నిర్మాణం సాధ్యమని ఆదిశగా కవులు, రచయితలు, సాహిత్య అభిమానులు కృషి చేయాలని అఖిల భారతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు, లక్నోవాసి డాక్టర్ సుశీల్‌చంద్ర త్రివేది అన్నారు. సాహితీ సమితి స్వర్ణోత్సవాల సందర్భంగా జాతీయ సాహిత్య పరిషత్ 19వ ప్రాంత మహాసభలు వికారాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. స్థానిక కొండ బాలకృష్ణారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన ఈ మహాసభలకు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి కవులు, రచయితలు, సాహిత్యాభిమానులు హాజరయ్యారు. మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ సుశీల్‌చంద్ర త్రివేది మాట్లాడుతూ..సమాజహితం కోరేది సాహిత్యమన్నారు. దేశభక్తి, జాతీయ భావాలు పెంపొందించే విధంగా సాహిత్యాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. జాతీయ సాహిత్యం-వ్యక్తిత్వ వికాసం, భారతీయ సాహిత్యంపై వక్రీకరణలు-వాస్తవాలు అనే అంశాలపై సదస్సులు నిర్వహించారు. ఈ అంశాలపై డాక్టర్ పి.భాస్కరయోగి, మావుడూడి సూర్యనారాయణమూర్తి ప్రసంగించారు. కవులు, రచయితలు సామాన్యులకు, పిల్లలకు అర్థమయ్యే విధంగా, అవసరమైన రచనలు చేయాలని జతీయ సాహిత్య పరిషత్ ప్రాంత అధ్యక్షుడు కసిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నాలుగు సెషన్లలో జరిగిన సదస్సుల్లో ముళ్లపూడి జాతీయ సాహిత్య పురస్కారం, ఓగేటి సాంస్కృతిక సాహిత్య పురస్కారం, వెంకట్‌రావు పంతులు ధార్మిక సాహిత్య పురస్కారాలను 11మంది కవులకు అందజేశారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి



వచ్చిన కవులు రచించిన 15 పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సభల్లో మాతృభాషలో విద్యా బోధన జరగాలని, పిల్లల్లో దేశభక్తిని నిర్మాణం చేసే పాఠ్యాంశాలు ఉంచాలన్నారు. సాహిత్యం, సంస్కృతి ద్వారా ఏకాత్మ భావన నిర్మాణం కావాలని, భారతదేశ వాస్తవ చరిత్ర నిర్మాణం కావాలని తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ సాహిత్య పరిషత్ సంయుక్త కార్యదర్శి డాక్టర్ పవన్‌పుత్రబాదల్, జాతీయ సాహిత్య పరిషత్ ప్రధాన కార్యదర్శి వడ్లూరి ఆంజనేయరాజు, డాక్టర్ మసన చెన్నప్ప, విజయగోపాల్, సిబ్బె లక్ష్మీనాథాచార్యులు, జిల్లా పంచాయతీ అధికారి చక్రవర్తుల తరుణ్‌కుమార్, వేద పండితుడు మఠపతి సాంబశివశర్మ, డాక్టర్ సత్యనారాయణగౌడ్, సాహితీ సమితి సంఘటన కార్యదర్శి జి.కృష్ణాగౌడ్, అధ్యక్షుడు ఎ.వీరకాంతం, కార్యదర్శి సి.రాములు, అనంతపద్మనాభరావు, సాహిత్య అభిమానులు పాల్గొన్నారు.

# సహజ ప్రసవాలు అంతంతే..

జగిత్యాల, : ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల కంటే శస్త్ర చికిత్స ప్రసవాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ప్రైవేటుతో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. సరి యైన అవగాహన లేకపోవడం, ఇతరత్రా కారణాల వల్ల పలు చోట్ల సిజేరి యన్ డెలివరీలకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నారు. సాధారణ ప్రసవాలపై వైద్య ఆరోగ్య శాఖ సరైన ప్రచారం, అవగాహన కల్పించాల్సి ఉన్నప్పటికీ పట్టించుకోవడం లేదు. జిల్లాలో సిజేరియన్ కాన్పులు ఎక్కువగా జరుగు తున్నాయని, సాధారణ ప్రసవాలపై దృష్టి సారించాలని సుమారు యేడా ది క్రితం జగిత్యాలకు వచ్చిన సందర్భంగా సాక్షాత్తు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు వైద్యాధికారులు, సిబ్బంది, అంగన్‌వా డీలకు సూచించారు. ఆశా కార్యకర్తలు, వైద్యాధికారులు, డీఎంహెచ్‌వో అం దరూ సంయుక్తంగా కృషి చేసి సత్ఫలితాలు సాధించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరగడం వల్ల అందే సత్ఫలితాలు, ప్రై వేటులో ప్రసవాలు చేయించుకుంటే ఎదురయ్యే ఇబ్బందులను గర్భిణులకు అవగాహన కల్పించాలని సూచించారు. సిజేరియన్ల తగ్గింపుపై దృష్టి పె ట్టాలని ఆదేశించారు. ఈ మేరకు తరచూ




వైద్యాధికారులు, అంగన్‌వాడీలు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో సమావేశాలు నిర్వహిస్తూ సాధారణ కా న్పులు పెంచాలని సూచనలు చేసి కొద్ది రోజులు హడావిడి చేశారు. తదు పరి సంబంధిత అంశంపై అటు అధికారులు, ఇటు సిబ్బంది పట్టించుకో వడం లేదు. అదేవిధంగా జిల్లాలో సిజేరియన్ కాన్పులు ఎక్కువగా నిర్వ హిస్తున్న పలు ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులపై చర్యలు సైతం తీసుకోవడం లేదు. ఫలితంగా సానుకూల మార్పు కనిపించడం లేదని వైద్య ఆరోగ్య శాఖ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

# మున్సిపల్ అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం



మంచిర్యాల:మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని అభివద్ధి పనులకు కేటాయించిన నిధులను పురపాలకవర్గం ఆమోదించింది.మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య అధ్యక్షతన మున్సిపల్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజెండాలో పేర్కొన్న పలు అంశాలను పాలవర్గం ఆమోదించింది. 15వ ఆర్థిక ప్రణాళిక నిధుల ద్వారా నిర్వహించే బస్తి దవఖానను 5 వార్డులో ఆరోగ్య సొసైటీ ద్వారా ఏర్పాటు చేసినందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. పట్టణంలోని వివిధ వార్డుల్లో నీటి సరఫరా కోసం రూ.6.11 లక్షల నిధులతో చేపట్టే పనులకు, ఆసరా పింఛన్ల పంపిణీ కార్యక్రమం సంబంధించి రూ.61.600 ఖర్చును కౌన్సిల్ ఆమోదం తెలిపింది. అధికార, ప్రతిపక్ష కౌన్సిల్ సభ్యుల వార్డుల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం పట్ల ఆయా వార్డుల కౌన్సిలర్లు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. వార్డుల్లో నెలకొన్న సమస్యల విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు కౌన్సిల్ సభ్యులు సమావేశంలో అభ్యంతరం తెలిపినట్లు తెలిసింది.వివాదాస్పద స్థలంపై అభ్యంతరం..! మంచిర్యాల పట్టణంలోని బెల్లంపల్లి చౌరస్తా వద్ద మెడిలైఫ్ హాస్పటల్ వైపు వెళ్లే రహదారికి ఆటంకంగా మారిన వివాదాస్పద స్థలం పరిహారం చెల్లింపు విషయంలో కౌన్సిలర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలిసింది. అధి కార, ప్రతిపక్ష కౌన్సిలర్లు ఏకగ్రీవంతో టేబుల్ అజెండా రూపంలో వచ్చిన ప్రతిపాదనను తిరస్కరించినట్లు తెలిపారు. రహదారికి ఆటంకంగా ఉన్న స్థలం కోసం సుమారు రూ.6.30 కోట్ల నిధులను పరిహారం రూపంలో సంబంధిత స్థలం యజమానికి ఇచ్చేందుకు అజెండాలో ప్రతిపాదించగా కౌన్సిలర్లు మూకుమ్మడిగా అభ్యంతరం తెలిపినట్లు తెలిసింది. సమావేశానికి ముందు ఎజెండాలో ఈ విషయాన్ని తెలియజేయకుండా టేబుల్ అజెండా రూపంలో ప్రతిపాదించడం ఎంతవరకు సమంజసం అని కౌన్సిలర్లు ప్రశ్నించినట్లు తెలిసింది. మాస్టర్ ప్లాన్‌లో అనేక ప్రాంతాల్లో వివాదాస్పద రోడ్లు ఉన్నాయని వాటికి కూడా ఇదేవిధంగా చెల్లిస్తే మున్సిపల్ ఖజానా గండిపడుతుందని పలువురు కౌన్సిలర్లు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తినట్లు సమాచారం. దీంతో ఈ అంశాన్ని వచ్చే కౌన్సిల్ సమావేశానికి వాయిదా వేసినట్లు తెలిసింది. ఈ సంవత్సరంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్, కమిషనర్ బాలకృష్ణ పాల్గొన్నారు.

# వాసవీ మాతకు సామూహిక పూజలు

ఏలూరు : వాసవీ కన్యకాపరమేశ్వరి జయంతోత్సవాన్ని నగరంలోని ఆర్యవైశ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, సువాసినులు సంయుక్తంగా నిర్వహించారు. అగ్రహారంలోని నగరేశ్వరస్వామి ఆలయం వద్ద మహిళలు అర్చకులు సామూహిక కుంకుమ పూజలు జరిపించారు. అమ్మవారికి పంచామృతా భిషేకం అనంతరం విశేష అలంకరణ చేశారు. పెరుగుచెట్టు సెంటర్ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి సత్రం వద్ద నగర ఆర్యవైశ్య సంఘాల సంయు క్త ఆధ్వర్యంలో వాసవీ జయంతోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. 102 మంది సువాసినీలచే సామూహిక కుంకుమార్చనలు జరిపారు. భక్తులకు ఈ సందర్భంగా సత్రం నిర్వాహకుల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణను నిర్వహించారు. ఆర్యవైశ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, యూనియన్ కార్యవర్గ సభ్యులు భక్తులకు తగు ఏర్పాట్లు చేశారు. ఆర్యవైశ్య సంఘాలు, మహిళా సంఘాలు, వాసవీ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో రామాలయం ప్రాంగణంలో వాసవి జయంతి మహోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు పెద్దింటి రాము భక్తులతో పూజలు చేయించారు. అనంతరం భక్తులకు ఆర్యవైశ్య సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణను నిర్వహించారు.



జయవరపు లక్ష్మణ ప్రసాద్, సమయమంతుల పూర్ణచంద్రరావు, నంబూరి వరప్రసాద్, వంకధా ర ఉదయకుమార్, కొనకళ్ళ అంజిబాబు, గుడిమెట్ల సత్యనారాయణ, కంభంపాటి రత్నకుమారి, కొండూరి పద్మిని, తదితరులు పాల్గొన్నారు. టి.నరసాపురం: బొర్రంపాలెంలో వాసవి మాత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. 108 కలశాలతో తొలుత గ్రామోత్సవం నిర్వహించారు. స్థానిక కన్యకా పరమేశ్వరి కల్యాణ మండపంలో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్**

కాగజ్‌నగర్:మధ్యాహ్న భోజన కార్మికులకు సీఎం కేసీఆర్ ప్రకటించిన రూ. 2 వేల వేతనాన్ని వెంటనే ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్ డిమాండ్ చేశారు.మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సీఐటీయూ జిల్లా రెండో మహాసభలు పట్టణంలోని రిటైర్డ్ భవనంలో నిర్వహించారు. ముంజం శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం అసెంబ్లీలో రెండు వేల రూపాయలు మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రకటించి, రెండు సంవత్సరాలైనా అమలు కావడం లేదన్నారు. గుడ్ల బిల్లులు రావడం లేదని, మెస్‌చార్జీలు విడుదల చేసిన కార్మికులకు ఇప్పటివరకు అకౌంట్లలో జమ కాలేదని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజన కార్మికులు కూరగాయలు,



నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరగడంతో అప్పులు తెచ్చి వంట చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. 2001వ సంవత్సరం నుండి విద్యార్థులకు మధ్యాహ్న భోజన సేవలందిస్తున్న కార్మికులు రాష్ట్రంలో 54 వేల 200 మంది ఉన్నారని అన్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**